www.hamsakalam.com
PRGI: TGTEL/26/A3129
సంచలన తెలుగు దినపత్రిక
# హంస కలం వార్త
HAMSA KALAM VARTA
చీఫ్ ఎడిటర్: వడ్ల మధుసూదన్ చారి



EDITOR :VADLA MADHUSUDHAN CHARY MEDCHAL /MALKAJGIRI VOLUME:1 ISSUE:78 SATURDAY , AUGUST 01,2026 PAGES:8 COST: 4 /-

ఎడిటర్ : వడ్ల మధుసూదన చారి మేడ్చల్ /మల్కాజిగిరి సంపుటి : 1 సంచిక : 78 శనివారం 01 ఆగష్టు 2026 పేజీలు :8 వెల: 4/-

## అందుబాటులోకి ఫ్యామిలీ సర్టిఫికెట్ సేవ..




హంస కలం వార్త: తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైం దని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమా ర్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల సమాచారం.. వారి పూర్తి వివరాలతో కూడిన ఫ్యామిలీ ధ్రువపత్రాలను తహశీల్దార్ కార్యాల యాలు, మీ సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను అధికారికంగా ధ్రువీకరిం చుకునేందుకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొ న్నారు. ప్రజలు తమ కుటుంబ సమాచారానికి సంబంధించి అవసరమైన సందర్భాల్లో ఈ ధ్రువపత్రాన్ని మిగతా2లో



## టామ్‌కాం సేవలను మరింతగా బలోపేతం చేయాలి

### విదేశీ ఉద్యోగాల కోసం ఒప్పందాలు..

### విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలు నమోదు చేయాలి..

### స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలి..

హంస కలం వార్త: తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ టామ్‌కాం సేవలను మరింతగా బలోపేతం చేయా లని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు టామ్‌కాంకు కొత్త బాధ్యతలు అప్పగిస్తు న్నట్లు ప్రకటించారు. పాస్‌పోర్టు నుంచి ఉద్యోగం వరకు సేవలు అందజేయా లని సూచించారు. విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం - మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకు న్నట్లు తెలిపారు. మిగతా2లో

## ఆగస్టు చివరలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం



హంస కలం వార్త: ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్‌లో ఇంది రమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామ న్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజక వర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని మిగతా2లో

## రాష్ట్రానికి డీఏపీ ఎరువుల సరఫరా పెంచండి

### కేంద్రానికి మంత్రి తుమ్మల విజ్ఞప్తి



హంసకలం వార్త: రాష్ట్రానికి డీఏపీ ఎరువుల సరఫరాను పెంచాలని కేంద్రానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్‌లో రైతులకు డీఏపీ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన్ని మంత్రి తుమ్మల కోరారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మిగతా2లో

## పోరాటాలను అక్రమ కేసులు ఆపలేవు



ఫార్ములా-ఈ రేసు కేసుకు సంబంధించి కోర్టు విచారణకు హాజరైన కేటీఆర్

తదుపరి విచారణకు ఆగస్టు 25కి వాయిదా వేసిన కోర్టు

హంస కలం వార్త: "ప్రజల తరఫున మేం చేసే పోరాటా లను ఇటువంటి తప్పుడు కేసులు ఎంతమాత్రం ఆపలేవు.. అంతిమంగా సత్యమే గెలుస్తుంది" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఫార్ములా-ఈ రేసు వ్యవహారానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా నాంపల్లి కోర్టుకు హాజరైన సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. 2లో



### జెన్ జీ, ఇంజనీరింగ్ విద్యార్థులను

## అవమానిస్తారా?

- ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థులను రేవంత్ అవమానించారన్న కిషన్ రెడ్డి
- విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సరికాదని వ్యాఖ్య
- విద్యా వ్యవస్థను బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాలని హితవు

2

## అక్రమ సంబంధాలపై పోలీసులకు సజ్జనార్ హెచ్చరిక



-పోలీసులు హద్దులు దాటితే ఉక్కుపాదం మోపుతామన్న సజ్జనార్

-ట్రైనీ ఐపీఎస్ కృష్ణారెడ్డిపై విచారణ కొనసాగుతుందని వెల్లడి

-ఏ స్థాయి అధికారి అయినా తప్పు చేసినట్టు తేలితే చర్యలు తప్పవని హెచ్చరిక

హంస కలం వార్త: పోలీస్ శాఖ అంతర్గత క్రమశిక్షణ, పోలీస్ ప్రతిష్ఠ విషయంలో హైదరాబాద్ సీపీ సజ్జ నార్ కఠిన వ్యాఖ్యలు చేశారు. ఓల్డ్ సిటీలోని సింహ వాహిని మహంకాళి అమ్మవారి శిఖర పూజలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియా తో మాట్లాడారు. ఇటీవల చోటుచేసు కున్న వరుస వివాదాలపై స్పందిస్తూ, విధి నిర్వహ ణలో గానీ, వ్యక్తిగత ప్రవర్తనలో గానీ హద్దులు దాటే అధికారులపై ఉక్కుపాదం మోపుతా మని స్పష్టం చేశారు.ట్రైనీ ఐపీఎస్ మిగతా2లో

## ఎల్లంపల్లి నిండటానికి కాళేశ్వరం అక్కర్లేదు..



కాళేశ్వరం లేకపోతే ఎల్లంపల్లికి నీళ్లు రావని కేటీఆర్, హరీశ్ ప్రచారం చేశారని మండిపడ్డారు

ఎల్లంపల్లి 96 శాతం నిండిందని వెల్లడి

### బీఆర్ఎస్ అసత్యాలకు ప్రకృతే సమాధానం చెప్పింది

హంస కలం వార్త:"మేడిగడ్డ నుంచి ఒక్క చుక్క నీటిని ఎత్తిపోయకున్నా ప్రకృతి సహకారంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండి పోయింది. బీఆర్ఎస్ నేతల అసత్య ప్రచారాలకు ప్రకృతే స్వయంగా సమాధానం చెప్పింది" అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మిగతా2లో




## హైడ్రా నుంచి రంగనాథ్‌ను వెంటనే బదిలీ చేయండి

- లోతుకుంట భూముల వివాదంలో కోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని ఆగ్రహం
- వివాదాస్పద స్థలంలోకి సిబ్బందితో వెళ్లడం చట్టవిరుద్ధమని స్పష్టం
- వ్యక్తుల ఆధిపత్యం పెరిగితే ప్రజాస్వామ్యానికి ప్రమాదమని వ్యాఖ్య

హంస కలం వార్త:హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. న్యాయస్థానం ఆదేశాలను మిగతా2లో

## రేషన్ కార్డుదారులకు ఊరట..

హంస కలం వార్త: రేషన్ కార్డుదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. ఈ-కేవైసీ పూర్తి చేసుకునేందుకు ఇచ్చిన గడువును ఆగస్టు 31 వరకు పొడిగించింది. గడువు శు క్రవారంతో ముగియనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. వివిధ కారణాలతో ఇప్పటివరకు ఈ-కేవైసీ పూర్తి చేయలేకపోయిన వారికి ఇది పెద్ద ఊరటగా మారింది. మొదట ఈ వెసులుబాటును జీహెచ్ ఎంసీ పరిధిలోని లబ్ధిదారులకు మాత్ర మే ఇవ్వాలని నిర్ణయించారు. అయితే ఇతర జిల్లాల నుంచి వచ్చిన విజ్ఞప్తు లను పరిగణనలోకి మిగతా2లో



- రేషన్ ఈ-కేవైసీ గడువు ఆగస్టు 31 వరకు పొడిగింపు
- రాష్ట్రవ్యాప్తంగా కొత్త గడువు అమలు
- భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వ నిర్ణయం
- ఈ-కేవైసీ లేకున్నా మూడు నెలల రేషన్ పంపిణీ
- శనివారం నుంచి ఒకేసారి సరకుల పంపిణీ
- సమీప రేషన్ దుకాణంలో ఈ-కేవైసీ పూర్తి చేసుకునే అవకాశం

# టామ్‌కాం సేవలను మరింతగా బలోపేతం చేయాలి

విదేశీ ఉద్యోగాల కోసం టామ్‌కాం -- మ్యాన్‌పవర్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు తెలిపారు. శుక్రవారం మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో ఉపాధి, నైపుణ్యాలపై శక్తి శాఖ అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు పలు అంశాలపై కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్షకు కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలు నమోదు చేయాలి..**

విదేశాలకు వెళ్లే కార్మికుల పూర్తి వివరాలను నమోదు చేయాలని సీఎం మార్గనిర్దేశం చేశారు. టామ్‌కాంకు మాజీ ఐఎఫ్ఎస్ అధికారిని సీఈవోగా నియమిస్తామని అన్నారు. డ్రైవింగ్, విదేశీ ఉద్యోగాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. జర్మన్, జపనీస్, కొరియన్ సహా విదేశీ భాషలకు ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు.

**స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలి..**

బ్లూ కాలర్ ఉద్యోగ శిక్షణార్థులకు స్కాలర్‌షిప్‌లపై అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఇంజినీరింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఏటీసీల్లో ఈవీ సర్వీసింగ్, డ్రోన్ టెక్నాలజీ కోర్సులు ప్రవేశపెడతామని చెప్పుకొచ్చారు. నర్సుల గ్లోబల్ డిమాండ్‌కు అనుగుణంగా కొత్త నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# అందుబాటులోకి ఫ్యామిలీ సర్టిఫికెట్ సేవ

తెలంగాణ ప్రజలకు ప్రభుత్వం కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రంలో ఫ్యామిలీ సర్టిఫికెట్ జారీ ప్రక్రియ ప్రారంభమైందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇకపై కుటుంబ సభ్యుల సమాచారం.. వారి పూర్తి వివరాలతో కూడిన ఫ్యామిలీ ధ్రువపత్రాలను తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవా కేంద్రాల ద్వారా పొందవచ్చని తెలిపారు. కుటుంబ వివరాలను అధికారికంగా ధ్రువీకరించుకునేందుకు ఈ సర్టిఫికెట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ కుటుంబ సమాచారానికి సంబంధించి అవసరమైన సందర్భాల్లో ఈ ధ్రువపత్రాన్ని వినియోగించుకోవచ్చని చెప్పారు. ఫ్యామిలీ సర్టిఫికెట్ అన్ని చోట్ల చెల్లుబాటు అవుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, వివిధ అధికారిక అవసరాలు, కుటుంబ వివరాలను సమర్పించాల్సిన సందర్భాల్లో ఈ ధ్రువపత్రం కీలకంగా మారనుందని తెలిపారు. ఇప్పటివరకు కుటుంబ వివరాల ధ్రువీకరణ కోసం ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, ప్రజలకు సులభంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు వెల్లడించారు. తహశీల్దార్ కార్యాలయాలు, మీ సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉన్న ఈ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

# అక్రమ సంబంధాలపై పోలీసులకు సజ్జనార్ హెచ్చరిక

పోలీస్ శాఖ అంతర్గత క్రమశిక్షణ, పోలీస్ ప్రతిష్ఠ విషయంలో హైదరాబాద్ సీపీ సజ్జనార్ కఠిన వ్యాఖ్యలు చేశారు. ఓల్డ్ సిటీలోని సింహవాహిని మహంకాళి అమ్మవారి శిఖర పూజలో పాల్గొన్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇటీవల చోటుచేసుకున్న వరుస వివాదాలపై స్పందిస్తూ, విధి నిర్వహణలో గానీ, వ్యక్తిగత ప్రవర్తనలో గానీ హద్దులు దాటే అధికారులపై ఉక్కుపాదం మోపుతామని స్పష్టం చేశారు. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిపై వచ్చిన ఆరోపణల కేసు విచారణ పూర్తిగా నిష్పాక్షికంగా కొనసాగుతుందని, ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని సజ్జనార్ తెలిపారు. ఏ స్థాయి అధికారి అయినా అక్రమ సంబంధాలు, వేధింపులకు పాల్పడినట్లు తేలితే డిపార్ట్‌మెంట్ తరపున కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే జూబ్లీహిల్స్, మలక్‌పేట్, దోమలగూడ ఠాణాల పరిధిలోని ఘటనలు, ట్రైనీ ఐపీఎస్ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులను సస్పెండ్ చేశామని గుర్తుచేశారు. ఎస్బీ (స్పెషల్ బ్రాంచ్) ద్వారా నిఘా ఉంచి, వివాదాస్పద పోలీసుల వివరాలు సేకరిస్తున్నామని సజ్జనార్ తెలిపారు. పోలీస్ శ్రేణులు తమ ప్రాముఖ్యతను గుర్తుంచుకోవాలని, యూనిఫాం చాటున అనాలోచిత చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు. బాధితులకు న్యాయం అందించడమే పోలీస్ వ్యవస్థ ప్రాథమిక కర్తవ్యమని, కొందరు వ్యక్తుల వల్ల మొత్తం శాఖకు మచ్చ రాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# రాష్ట్రానికి డీఏపీ ఎరువుల సరఫరా పెంచండి

రాష్ట్రానికి డీఏపీ ఎరువుల సరఫరాను పెంచాలని కేంద్రానికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. ఖరీఫ్‌లో రైతులకు డీఏపీ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన్ని మంత్రి తుమ్మల కోరారు. ఈ మేరకు శుక్రవారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు ఆయన లేఖ రాశారు. ఆగస్టుకు 50 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ కేటాయించాలని కేంద్రాన్ని ఆయన డిమాండ్ చేశారు. సెప్టెంబర్‌లో మరో 50 వేల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరారు. రాష్ట్రంలో 50 శాతం వరి నాట్లు పూర్తయ్యాయని ఆ లేఖలో మంత్రి తుమ్మల వివరించారు. డీఏపీ ఎరువుల డిమాండ్ భారీగా పెరుగుతోందని వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 20 వేల మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వ మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. కాంప్లెక్స్ ఎరువుల ధరలు పెరగడంతో డీఏపీ ఎరువుల వైపు రైతులు మొగ్గు చూపుతున్నారని చెప్పారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా సహకరించాలని కేంద్రానికి ఈ సందర్భంగా మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

## ఆగస్టు చివరలో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు శ్రీకారం

ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు ఆగస్టు చివరి వారంలో శ్రీకారం చుడతామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. క్యూర్ లో ఇందిరమ్మ టవర్స్ టెండర్ ప్రక్రియ ప్రారంభం చేస్తామన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తొలి విడతలో 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. మరో 4 నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తయిందని చెప్పారు. లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. ఆగస్టు 10వ తేదీ తర్వాత ఈ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదన్నారు. ఆధార్‌తో పాటు ఓటర్ ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్, బ్యాంక్ పాస్‌బుక్ కూడా చెల్లుబాటు అవుతుందని వివరించారు. ఇల్లు రాకపోతే రూ.10 వేల ఈఎండీ 100 శాతం రీఫండ్ చేస్తామని స్పష్టం చేశారు. ఖా× లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా చెల్లిస్తే అదే ఖాతాకు నగదు రీఫండ్ చేస్తామని చెప్పారు. ఒక్కో ఫ్లాట్ మార్కెట్ విలువ రూ.40 లక్షల నుంచి రూ.60 లక్షల వరకు ఉందని వివరించారు. లబ్ధిదారుల పేరుపై 20 నుంచి 22 గజాల అన్‌డివైడెడ్ షేర్ ఉచితంగా రిజిస్ట్రేషన్ చేస్తామని తెలిపారు. ఫలక్‌నుమా ప్యాలెస్ సమీపంలోనూ ఇందిరమ్మ టవర్స్ నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. పేదలకు అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో గౌరవప్రదమైన నివాసం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొంగులేటి తెలిపారు.

# హైడ్రా నుంచి రంగనాథ్‌ను వెంటనే బదిలీ చేయండి

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై తెలంగాణ హైకోర్టు ఇటీవల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం తెలిసిందే. న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘించినందుకు గాను, ఆయన్ను తక్షణమే ఆ పదవి నుంచి బదిలీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది. తాజాగా, రంగనాథ్ స్థానంలో మరొక అధికారిని నియమించాలని నేడు ఉత్తర్వులు జారీ చేసింది. లోతుకుంట భూముల వ్యవహారంలో హైడ్రాకు, శాంత శ్రీరామ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి మధ్య కొంతకాలంగా వివాదం నడుస్తోంది. ఈ కేసులో గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రంగనాథ్ స్పష్టంగా ఉల్లంఘించారని న్యాయస్థానం తన తీర్పులో పేర్కొంది. వివాదాస్పద స్థలంలోకి యంత్రాలు, సిబ్బందితో ప్రవేశించడం పూర్తిగా చట్టవిరుద్ధమని తేల్చిచెప్పింది. ఇదే కేసులో రంగనాథ్ కోర్టు ధిక్కరణకు పాల్పడ్డారని గతంలోనే హైకోర్టు అభిప్రాయపడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా న్యాయస్థానం పలు కీలక వ్యాఖ్యలు చేసింది. టాటా మోహన్ రావు కేసులో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును ఉటంకిస్తూ, దేశంలో చట్టబద్ధమైన పాలన మాత్రమే కొనసాగాలని స్పష్టం చేసింది. వ్యక్తుల ఆధిపత్యం పెరగడం ప్రజాస్వామ్యానికి 'మరణశాసనం' వంటిదని హైకోర్టు ఘాటుగా హెచ్చరించింది.

# తెలంగాణలో ఓటర్ల జాబితా సవరణ..
# మరోసారి గడువు పొడిగింపు

**ఆగస్టు 10 వరకు ఇంటింటి పరిశీలనకు అవకాశం**

**హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో నెమ్మదిగా సాగుతున్న సర్వే**

**రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 77 శాతం ప్రక్రియ పూర్తి**




**ధర్మఘంట:** తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఇంటింటి పరిశీలన గడువును భారత ఎన్నికల సంఘం (ఈసీ) మరోసారి పొడిగిం చింది. వాస్తవానికి ఆగస్టు 3తో ముగియాల్సిన ఈ గడువును ఆగస్టు 10 వరకు పొడిగిస్తూ శుక్రవారం నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 77.12 శాతం సర్వే పూర్తయినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. అయితే, హైదరాబాద్ (56.31 శాతం), రంగారెడ్డి (63.43 శాతం), మేడ్చల్-మల్కాజ్‌గిరి (61.37 శాతం) వంటి కీలక జిల్లాల్లో ఈ ప్రక్రియ మందకొడిగా సాగుతుండటంతో గడువును పెంచాల్సి వచ్చింది. ఈ సర్వేలో భాగంగా బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి, ఓటర్ల వివరాలను క్షేత్రస్థాయిలో సరిచూస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ఓటర్లను నిర్ధారించడం, నకిలీ ఓట్లను గుర్తించడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను జాబితా నుంచి తొలగించడం, అర్హులైన కొత్త ఓటర్లను చేర్చడం వంటి పనులను చేపడుతున్నారు. ఓటర్ల జాబితా సవరణకు తొలుత జూలై 24ను తేది గడువుగా నిర్ణయించగా, దానిని ఆగస్టు 3కు పొడిగించారు. తాజాగా మరో వారం గడువు పెంచుతూ ఆగస్టు 10 వరకు అవకాశం కల్పించారు.

## పోరాటాలను అక్రమ కేసులు ఆపలేవు

"ప్రజల తరపున మేం చేసే పోరాటాలను ఇటువంటి తప్పుడు కేసులు ఎంతమాత్రం ఆపలేవు.. అంతిమంగా సత్యమే గెలుస్తుంది" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. ఫార్ములా-ఈ రేసు వ్యవహారానికి సంబంధించిన కేసు విచారణలో భాగంగా నాంపల్లి కోర్టుకు హాజరైన సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. ఉదయం కోకాపేటలోని తన నివాసం నుంచి నేరుగా నాంపల్లి కోర్టుకు కేటీఆర్ చేరుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తనపై కుట్రపూరితంగా అక్రమ కేసు బనాయించిందని ఆయన మండిపడ్డారు. మరోవైపు, తదుపరి విచారణకు కోర్టు ఆగస్టు 25కి వాయిదా వేసింది. కోర్టు ప్రక్రియ ముగిసిన అనంతరం, అకాల మరణం చెందిన పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఆయన నర్సంపేటకు బయలుదేరారు. కేసు నేపథ్యం: యూకేకు చెందిన 'ఫార్ములా-ఈ ఆర్గనైజేషన్'కు నిబంధనలకు విరుద్ధంగా రూ. 55 కోట్లు మళ్లించారనే అభియోగంపై ఏసీబీ ఈ కేసు నమోదు చేసింది. సుదీర్ఘ దర్యాప్తు అనంతరం ఏసీబీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకోవడంతో, నిందితులుగా ఉన్న కేటీఆర్‌తో పాటు మాజీ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ అధికారి బీఎల్ఎన్ రెడ్డి తదితరులు న్యాయస్థానానికి హాజరయ్యారు.

## జెన్ జీ, ఇంజనీరింగ్ విద్యార్థులను అవమానిస్తారా?

ఇటీవల ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులపై చేసిన వ్యాఖ్యలను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇంజనీరింగ్ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవమానించారని మండిపడ్డారు. ఇది సరైన పద్ధతి కాదని... యువతను 'క్రిమినల్ వేస్ట్' అని సంబోధించడం అత్యంత బాధాకరమని అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారనే అక్కసుతోనే రేవంత్ రెడ్డి ఇలాంటి వ్యాఖ్యలకు దిగారని ఆయన ఆరోపించారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారని కిషన్ రెడ్డి చెప్పారు. విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సిగ్గుచేటని మండిపడ్డారు. జెన్ జీ ఆకాంక్షలకు, భావాలకు వ్యతిరేకంగా పాలకులు వెళ్లడం సరికాదని హితవు పలికారు. రేవంత్ రెడ్డి విద్యార్థులపై నిందలు వేయడం మాని, రాష్ట్రంలో విద్యా వ్యవస్థను బలోపేతం చేసేందుకు అవసరమైన విద్యా సంస్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు.

## రేషన్ కార్డుదారులకు ఊరట..


రేషన్ కార్డుదారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. ఈ-కేవైసీ పూర్తి చేసుకునేందుకు ఇచ్చిన గడువును ఆగస్టు 31 వరకు పొడిగించింది. గడువు శుక్రవారంతో ముగియనున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. వివిధ కారణాలతో ఇప్పటివరకు ఈ-కేవైసీ పూర్తి చేయలేకపోయిన వారికి ఇది పెద్ద ఊరటగా మారింది. మొదట ఈ వెసులుబాటును జీహెచ్ఎంసీ పరిధిలోని లబ్ధిదారులకు మాత్రమే ఇవ్వాలని నిర్ణయించారు. అయితే ఇతర జిల్లాల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలో కొనసాగుతున్న 'స్మార్ట్' ప్రక్రియ, పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే గడువు పెంచినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రేషన్ కార్డుదారులకు మరో శుభవార్త కూడా ఉంది. ఈ-కేవైసీ పూర్తయిందా లేదా అన్న దానితో సంబంధం లేకుండా శనివారం నుంచి మూడు నెలల బియ్యం,ఇతర రేషన్ సరకులను ఒకేసారి పంపిణీ చేయనున్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇంకా ఈ-కేవైసీ పూర్తి చేయని వారు ఆగస్టు 31లోపు సమీప రేషన్ దుకాణంలో ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు.

## ఎల్లంపల్లి నిండటానికి కాళేశ్వరం అక్కర్లేదు..

"మేడిగడ్డ నుంచి ఒక్క చుక్క నీటిని ఎత్తిపోయకున్నా ప్రకృతి సహకారంతో ఎల్లంపల్లి ప్రాజెక్టు నిండిపోయింది. బీఆర్ఎస్ నేతల అసత్య ప్రచారాలకు ప్రకృతే స్వయంగా సమాధానం చెప్పింది" అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కాళేశ్వరం లేకపోతే ఎల్లంపల్లికి నీళ్లు రావంటూ కేటీఆర్, హరీశ్ రావులు చేసిన ప్రచారం డొల్ల అని తేలిపోయిందన్నారు. ఎగువన కురిసిన వర్షాలు, కడెం ప్రాజెక్టు ప్రవాహంతో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఎల్లంపల్లి ప్రాజెక్టు ప్రస్తుతం 96 శాతం నిండిందని ఆయన వివరించారు. గురువారం రాత్రికి 3.5 లక్షల క్యూసెక్కుల భారీ వరద రాగా, 15 గేట్లు ఎత్తి 1.5 లక్షల క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నామని తెలిపారు. ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరు, మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు నీటిని పంపిస్తామన్నారు. కాంగ్రెస్ నిర్మించిన ఎల్లంపల్లి నీటిని బీఆర్ఎస్ నేతలు తమ 'కూలేశ్వరం' నీళ్లుగా ప్రచారం చేసుకోవడానికి సిగ్గుపడాలని ఆయన మండిపడ్డారు.

# సంపాదకీయం

## 'జంతర్ మంతర్' చిరుగాలికి పేలపిండేనా?




యువ చైతన్యం కెరటాలై ఎగసిపడి మోదీ ప్రభుత్వం మెడలు వంచింది. నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగాలన్న తమ ముఖ్య డిమాండ్‌ను సాధించుకుని 'జెన్ జీ' చరిత్ర సృష్టించింది. ఈ పరిణామాన్ని చూసి దేశం అబ్బురపడిపోయింది. అంతవరకూ మిన్నకుండిన ప్రతిపక్షం కూడా ఈ యువతకు అండగా నిలిచి పార్లమెంట్‌ను స్తంభింపజేసింది. పేపర్ లీక్‌పై చర్చకు ప్రభుత్వాన్ని ఒప్పించింది.పుట్టి మూడు నెలలు కూడా నిండని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) అతి తక్కువ సమయంలో సృష్టిస్తున్న ప్రకంపనల తీవ్రత ఎంత, అది రిక్టర్ స్కేల్ పైన ఏ మేరకు రికార్డు అవుతుందీ అన్నది నేటి కీలక ప్రశ్న. ఇటీవల సీజేపీ తమ శాశ్వత లక్ష్యాలతో ఒక మేనిఫెస్టోను కూడా విడుదల చేసింది: ఉన్నత న్యాయ మూర్తులను ప్రభుత్వ ప్రలోభాలకు అతీతం చేయడం, ఎన్నికల కమిషన్‌ను కఠిన జవాబుదారీతనం పరిధిలోకి తేవడం, తమ ఓటును తొలగించారని పౌరుల నుంచి ఫిర్యాదు అందిన తక్షణమే స్పందించి తగిన న్యాయం చేయడం, పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు రాజ్యాంగంపై, రాజకీయాలపై నిష్పక్షపాత అవగాహన కలిగేలా చూడడం, మహిళలకు చట్టసభల్లో 55 శాతం రిజర్వేషన్లు కల్పించడం... ఇవన్నీ మేనిఫెస్టోలోని ప్రధాన అంశాలు.

దేశంలో పేరుకుపోయిన నిరుద్యోగంపై దృష్టి పెట్టి కాక్రోచ్ జనతా పార్టీ అవతరించింది. నిరుద్యోగ యువతను బొద్దింకలతో పోలుస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్య అందుకు ఆలంబన అయింది. అలాగే నీట్ పరీక్ష లీక్ కూడా యువతను, విద్యార్థులను సమీకరించడానికి కేంద్ర బిందువుగా ఉపయోగపడింది. అయితే విద్యావ్యవస్థను బాగు చేయాలని కోరిన ఉద్యమకారులు ఎలా బాగు చేయాలో చెప్పే ప్రత్యామ్నాయ ప్రణాళికను సూచించడం లేదు. వారి దృష్టిలో విద్యావంతులైన నిరుద్యోగులు మాత్రమే అసలు నిరుద్యోగులు అని కూడా స్పష్టపడుతున్నది. అసంఖ్యాకంగా ఉన్న చదువులేని గ్రామీణ నిరుద్యోగ యువత వీరిని ఆకర్షించటం లేదు. అలాగే బీజేపీ పాలన బలిపీఠంపైన ఆహుతి అవుతున్న మతసామరస్యం, సెక్యులరిజాల వైపు వీరు కన్నెత్తి కూడా చూడటం లేదు. దేశ రాజ్యాంగ జీవనం, సామరస్య మనుగడ మూలాలను పిప్పి చేస్తున్న హిందూత్వను గురించి ఈ ఉద్యమ నిర్మాతలు బొత్తిగా పట్టించుకోవడం లేదు. కుంగి కునారిల్లిపోయిన ఆర్థిక వ్యవస్థ, జారుడు బండ మీది రూపాయి విలువ వగైరాలేవీ వీరి జాబితాలో లేవు. అసలు రైతు సమస్యల జోలికే పోవడం లేదు. సునిశితంగా పరిశీలిస్తే ప్రస్తుత కేంద్ర పాలకులకు ఎటువంటి పేచీ లేని డిమాండ్లతో ఈ ఉద్యమం రూపుదిద్దుకున్న దృశ్యం కళ్లకు కడుతున్నది. దేశం ఎదుర్కొంటున్న మౌలిక సమస్యలపై దృష్టి సారించ కుండా ఈ ఉద్యమ నిర్మాణం జరిగిందని అనుకోడానికి ఆస్కారం కలుగుతున్నదిజంతర్ మంతర్ ఆందోళనకు శిఖరోన్నతమైన మద్దతు తెలుపుతున్న మధ్యతరగతికి కూడా దేశ మౌలిక సమస్యల పట్ల ఏ మాత్రం ఫికరు లేదనిపిస్తున్నది. ఇప్పటివరకు తలెత్తిన రకరకాల బాధిత వర్గాల ఆందోళనల పట్ల సహానుభూతితో స్పందించని మధ్యతరగతి వర్గం కాక్రోచ్ జనతా పార్టీ చేపట్టిన ఉద్యమాన్ని మాత్రం ప్రాణప్రదంగా చూసి, దాని ఉద్యమాన్ని నెత్తినపెట్టుకుని మోయడం గమనించవలసిన విషయం. సరిగ్గా నాడు అన్నా హజారే ఉద్యమానికి అండగా నిలిచిన చందంగానే ఈ కాక్రోచ్ జనతా పార్టీ ఉద్యమానికి కూడా మధ్యతరగతి నుంచి మద్దతు వస్తున్నది. ఆయన ఆందోళన లక్ష్యంగా చేసుకున్న లోక్‌పాల్ లేదా జన లోక్‌పాల్ తదనంతర కాలంలో ఎందుకూ ఉపయోగం లేనివిగా ఎలా తెల్లారిపోయాయో చూశాం. ఇప్పుడు ఈ ఉద్యమ లక్ష్యాలూ అలాగే నీరుగారిపోతాయా? ధర్మేంద్ర ప్రధాన్ చేత రాజీనామా చేయించగానే ఈ యువత కూడా హుర్రే! అంటూ గాలిలో తేలిపోయి ఇంటి దారి పట్టిపోయిందా? ఇంత సంఘటిత యువశక్తి అలా చిరుగాలికి పేలపిండిలా చెదిరిపోతే మళ్లీ ఇటువంటి మహత్తర ప్రతిఘటన గూడుకట్టు కునేదెప్పుడు? పౌరసత్వ సవరణ చట్టం పైన ఢిల్లీ వీధులు భగ్గుమన్నప్పుడు దేశంలోని మధ్య తరగతి కానీ, ఆ వర్గపు మేధావి బృందం కానీ ఇలా స్పందించలేదు. అత్యంత ఆవేదనాభరిత స్థితిలోని ఆదివాసీల పాదాల కింది కొండలను ఆక్రమించుకోడానికి పారించిన రక్తాన్ని చూసి ఈ మధ్యతరగతి వర్గీయులు కంటతడి పెట్టుకోలేదు. మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు అత్యంత ప్రగతి నిరోధక వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ సరిహద్దుల్లో 2020--21లో ఏడాది పొడుగునా సాగిన మహోధృత రైతు ఉద్యమం గతి ఏమైంది?

# ఇక రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపిస్తూ సాగిపో సీఎం సాబ్

**-విమర్శలతో ఊగిపోయే బీఆర్ఎస్ కు ప్రకృతి సమాధానం**

**-సీఎం రేవంత్ రెడ్డి పాలనకు వాన దేవుడి ఆశీర్వాదం**

**-ఎల్ నినో కరువును ఎదుర్కొంది ప్రకృతి**


**-సీఎం రేవంత్ రెడ్డి పాలనకు ప్రకృతి ఆశీర్వాదం**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్ రెడ్డి తను బాధ్యతలు చేపట్టి సుమారు 30 నెలలు అవుతుంది ... ఈ కాలంలో జరిగిన పరిణామాలు ఎన్నో ఉన్నాయి. బాధ్యతలు చేపట్టిన మరుసటి రోజు నుంచి చూసి తట్టుకోలేని వారి కళ్ళు మండి పోయాయి. పడుకునే నుండి పొద్దున నిద్రలేచే వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన పైన ముఖ్యంగా వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకుంటూ రేవంత్ రెడ్డిని విమర్శలు చేస్తూ ఆరోపణలు చేస్తూ వ్యక్తిగతంగా కించపరిచే మాటలు మాట్లాడుతూ రాజకీయ పబ్బం గడుపుకోవాలని మళ్ళీ అధికారం కోసం కొందరు చూస్తున్నారు. ఇలానే సుమారు 30 నెలలు గత ప్రభుత్వ పాలకులు రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పై నిందలు ఆరోపణలు టార్గెట్ చేస్తూ కేవలం కుర్చీపోయి ందనే బాధలో నిద్రలేని రాత్రులు గడుపుతూ విమర్శల పర్వాని కొనసాగిస్తున్నారు.. ఇక ఏముంది 30 నెలలు గడిచిపోయింది. ఈ 30 నెలలో మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఒరిగింది ఏముంది.?

**-అధికారం పోయిన బాధలో**

అధికారం పోయిందనే బాధలో విమర్శలు ఆరోపణలు చేస్తూ వస్తున్నారు. కానీ ఓ వైపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఈ 30 నెలల్లో అటు సికింద్రాబాద్ ఉప ఎన్నిక, జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక,మున్సిపల్ ఎన్నికల్లో, గ్రామపంచాయతీ ఎన్నికల్లో తన సత్తాను చూపిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది.. ఎన్నో నిందలు, ఎన్నో అవమానాలు, "పండ్లు ఇచ్చే చెట్టుకి రాళ్లు వేస్తారు" అనే సామెత ఎలా ఉందో ఆ విధంగానే కంటికి కునుకు లేకుండా పనిచేస్తున్న ముఖ్యమంత్రి పాలన పై విమర్శలు ఆరోపణలు చేస్తూనే వస్తున్నారు. అంతేకాకుండా ఎవరైతే విమర్శలు చేస్తున్నా గత ప్రభుత్వ పాలకులకు కేంద్రంలో అధికారంలో ఉన్న పెద్దలు కూడా వారికి సహకరిస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తూనే ఉంది.. ఉదాహరణకు గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిజెపి బీఆర్ఎస్ పార్టీలు మూలాఖాత్ అయి... వారు ఇతర సింబల్ తో బలపరిచిన అభ్యర్థులను ఒకరికి ఒకరు సపోర్ట్ చేసి గెలిపించు కున్నారు.. ఇదే ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. అందుకే బీఆర్ఎస్ పార్టీ ఏం చేస్తున్నా కేంద్రం వెనుక నుండి సపోర్ట్ ఇస్తున్నట్టు కనిపిస్తుంది. మరోవైపు రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి పై ఏ నిర్ణయం తీసుకున్న అవి ప్రారంభించే సమయంలో, అదేవిధంగా హైదరాబాద్ కు సంబంధించిన ప్రభుత్వ భూము లను, చెరువులను, నాళాలను సంరక్షించే కార్యక్రమంలో కొన్ని ఇబ్బం దులు ఎదురవుతూనే ఉన్నాయని కూడా చెప్పవచ్చు... అదే విధంగా కొన్ని పింక్ (సోషల్ )మీడియా ఫేక్ వీడియోలతో,ఫేక్ ఫోటోలతో, ఫేక్ పేయిడ్ ఆర్టిస్టుల న్యూస్,పాటలతో, నాటకాలతో ప్రజా ప్రభుత్వాన్ని బదనం చేసే కుట్రకూడా జరుగుతూనే ఉంది.

**-ఆరు గ్యారెంటీ ల అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి**





ఇక ఇది ఇలా ఉంటే ప్రభుత్వం ఇప్పటివరకు 6 గ్యారెంటీ ల అంశంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 10 లక్షల రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇండ్లు, 500 గ్యాస్,బోనస్, గృహజ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళా సంఘాలను బలోపేతం, మహిళా సంఘాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడం, ఇకపోతే రిటైర్డ్ ఎంప్లాయి లకు సంబంధించిన బెనిఫిట్స్, నిధులను మంజూరు చేయడం, ఇక ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్క రించడం, ప్రభుత్వ ఏర్పాటు నుంచి కొత్తగా ఎంప్లా య్మెంట్ ఇవ్వడం, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, రైతు భరోసా ఇలా సంక్షేమ అందిస్తూనే ప్రభుత్వం ముందుకు సాగుతుంది... అంతేకాకుండా కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తేదీని జీతాలు ఇస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. ఇక భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మాణం అనే ప్రతిష్టాత్మకమైనా అంశాలతో ముందుకు వెళుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పైన గత ప్రభుత్వ పెద్దలు వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ విమర్శిస్తూనే ఉన్నారు... ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న మరిన్ని ప్రతిష్టాత్మకంగా నిర్ణయాలలో భాగంగా విద్య పైన ప్రత్యేక దృష్టి సారించింది.ప్రభుత్వ బడులను అదేవిధంగా అదేవిధంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ లాంటి వాటిపై, స్పోర్ట్స్ పై దృష్టి పెడుతూ ప్రభుత్వం ఒక కీలకమైన నిర్ణయాలు తీసుకుంటూ ముందుకు సాగుతూ వస్తుంది.

**-ఈ తరుణంలోనూ ఎల్ నినో కరువు**

ఈ సమయంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనకు ఒక కరువు వెంటాడింది ఆ కరువే ఎల్ నినో ప్రభావం... ఈ ప్రభావం వల్ల రైతులకు పంట పొలాలకు వర్షం నీరు రాక, నీరు అందక ఎంతో ఇబ్బందుల గురయ్యే పరిస్థితి నెలకొంది.. దీని అవకాశంగా మార్చు కున్న గత ప్రభుత్వ పాలకులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై మరిన్ని విమర్శలకు దిగడానికి సిద్ధమ య్యారు... ఈ తరుణంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్ నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధమ యింది సుమారు 800 కోట్ల పైన నిధులతో ప్రత్యేక కమిటీ వేసింది... కరువు ప్రాంత రైతులను ఆదుకోవ డానికి ఈ కమిటీని వేసింది.

**-ఇక రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పై వానదేవుడ ఆశీర్వాదాలు**

ఎల్ నినో ప్రభావంతో వర్షాలు రాక ప్రాజెక్టులు నిండక, కాలువల ద్వారా పంటలకు చుక్కనీరు అందక, బోరు బావులు ఎండిపోయి ఎంతో కరువును ఎదుర్కొంటారు అనుకునే సమయంలోనే.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి వాన దేవుడి ఆశీర్వాదాలు కూడా అందాయి.. చివరికి ఆ భగవంతుడు స్పందించినట్లు కనిపించింది. ఒక మాటలో చెప్పాలంటే ప్రకృతి ప్రజా ప్రభుత్వాన్ని ఆదుకుంది. ఈ రాష్ట్ర రైతులను ఆదుకుంది అని కూడా చెప్పవచ్చు... ఈ రాష్ట్రంలో కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా వర్షాలు రావచ్చు... కానీ ఈ ప్రాంత పరిస్థితులు రాజకీయాలు వేరు.ఏది ఏమైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం చేస్తున్న కష్టానికి ఫలితం కూడా ఆ భగవంతుడు ప్రకృతి రూపంలో ఇచ్చిండు అని చెప్పుకోవచ్చు.గత ప్రభుత్వం చేసిన సుమారు 8 లక్షల ఇరవై వేల కోట్ల పై అప్పును మీద వేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఆర్థిక బడ్జెట్ను సరి చేసుకుంటూ అప్పులు కడుతూ, వడ్డీలు కడుతూ ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తూ... ముందుకు సాగుతుంది.

**-ప్రజా ప్రభుత్వంలో రేషన్ కార్డులు, సన్న బియ్యం**

ఉదాహరణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలనలో ... గత ప్రభుత్వం ఇవ్వని రేషన్ కార్డులు ఈ ప్రజా ప్రభుత్వం ఇస్తూ ప్రతి వ్యక్తికి సన్నబియ్యం ఇస్తూ, ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తూ ఇంటి యజమానులను చేస్తూ.... రాష్ట్రంలోని సామాన్యుడిని కూడా ఒక స్థాయిలో నిలబెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వానికి ఆ భగవంతుడి ఆశీర్వాదాలతో ఈ రాష్ట్ర ప్రజల ఆశీర్వాదాలు కూడా రాబోయే ప్రతి ఎన్నికల్లో ఉంటాయని స్పష్టంగా కనిపిస్తున్నాయి.

**-చివరిగా....**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీ పాలన వైపే ప్రజలు చూస్తున్నారు.పడ్డ కష్టం ఎక్కడ పోదు.... 2047 విజన్ తో ముందుకెళ్లండి.. ఆ భగవంతుడు, ప్రకృతి ఆశీర్వాదాలు ఉన్నంతవరకు ప్రజలు మీకు తోడు ఉంటారు. ముఖ్యంగా పని చేసే వారిని ప్రజలు గుర్తించు కుంటారు... మీలాంటి యువ ముఖ్యమంత్రి దొరకడం ఈ రాష్ట్రానికి శుభ పరిణామం.. అరాచక శక్తులకు రాష్ట్రంలో అవకాశం ఉండదు.. 21 ఏళ్ల వయసులోనే అసెంబ్లీ, పార్లమెంటుకు పంపించే మీ నిర్ణయం గొప్పది.తెలంగాణ ఉద్యమ నాయకులను గత ప్రభుత్వ మరిచింది.. మీరు గుర్తించారు... అదేవిధంగా గద్దర్ అన్న, అందే శ్రీ ఆశీర్వాదాలు ఎల్లప్పుడు మి పై ఉంటాయి.. ఎస్సీ వర్గీకరణ చారిత్రాత్మక నిర్ణయం,జన గణనలతో కుల గణన చేసిన మీకు అన్ని తోడు అవుతాయి... ఆల్ ది బెస్ట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ప్రజా ప్రభుత్వ పెద్దలకు.

# ఒక మనిషి స్వార్థం..ఒక తరం భవిష్యత్తును బలి తీసుకుంటుంది..!

ఒక రైతు పండించిన పంట ఆకలిని తీరుస్తుంది.ఒక ఉపాధ్యాయుడు తీర్చిదిద్దిన విద్యార్థి దేశ భవిష్యత్తును నిర్మిస్తాడు.ఒక వైద్యుడు కాపాడిన ప్రాణం ఒక కుటుంబాన్ని నిలబెడుతుంది.ఒక శాస్త్రవేత్త ఆవిష్కరణ దేశాన్ని ముందుకు నడిపిస్తుంది.కానీ,ఒక వ్యక్తి...తన స్వార్థం కోసం,అక్రమ సంపాదన కోసం మాదక ద్రవ్యాల అక్రమ వ్యాపారాన్ని ఎంచుకుంటే? అతడు కేవలం చట్టాన్ని ఉల్లంఘించిన నేరస్థుడు మాత్రమే కాదు.అతడు ఒక తరం కలలను నెమ్మదిగా హత్య చేస్తున్న వ్యక్తి. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్ర యాలు,వినియోగం నేడు ఒక పోలీసు కేసు మాత్రమే కాదు.ఇది దేశ యువత మానసిక ఆరోగ్యానికి, కుటుంబ వ్యవస్థకు,విద్యారంగానికి, ఆర్థికాభివృద్ధికి, అంతిమంగా జాతీయ భద్రతకే సవాలుగా మారుతోంది.

**-ఒక్కరి స్వార్థం..లక్షల మంది జీవితాలపై ప్రభావం**

మాదకద్రవ్యాల వ్యాపారి లాభపడేది కొద్దిమంది నుంచి మాత్రమే.కానీ,నష్టపోయేది సమాజం మొత్తం. ఒక యువకుడు వ్యసనానికి బానిసైతే ఒక కుటుంబం కన్నీళ్లు పెట్టుకుంటుంది. ఒక విద్యార్థి చదువు మానేస్తే దేశం ఒక ప్రతిభను కోల్పో తుంది.ఒక ఉద్యోగి వ్యసనంలో కూరుకుపోతే ఆ కుటుంబ ఆర్థిక వ్యవస్థ కూలిపోతుంది.ఒక నేర ముఠా బలపడితే ప్రజల భద్రత ప్రశ్నార్థకమ వుతుంది.ఈ వ్యాపారం వెనుక డబ్బు మాత్రమే కనిపిస్తుంది. కానీ,ఆ డబ్బు వెనుక వేలాది తల్లుల కన్నీళ్లు,తండ్రుల ఆవేదన, కుటుంబాల పతనం దాగి ఉంటుంది.

**-మత్తు పదార్థాలు అమ్మేది విషం కాదు...భవిష్యత్తే**

గంజాయి,సింథటిక్ డ్రగ్స్,ఇతర మాదకద్రవ్యాలు శరీరాన్ని మాత్రమే కాదు,ఆలోచనా శక్తిని,నిర్ణయ సామర్థ్యాన్ని,వ్యక్తిత్వాన్ని కూడా దెబ్బతీసే ప్రమాదం ఉంది.వ్యసనం పెరిగితే విద్య,ఉపాధి,ఆరోగ్యం, కుటుంబ సంబంధాలు అన్నీ ప్రభావితమవుతాయి. ఒక వ్యసనగ్రస్తుడు చికిత్స పొందకపోతే అతని జీవితమే కాదు,కుటుంబం కూడా దీర్ఘకాలిక సమస్యలను ఎదుర్కొనే అవకాశం ఉంది.

**-ప్రభుత్వ వ్యవస్థలు ఏమి చేయాలి?**

మాదకద్రవ్యాల సమస్యను కేవలం కేసులు నమోదు చేయడం ద్వారా పరిష్కరించలేం.సమగ్ర ప్రభుత్వ కార్యాచరణ అవసరం.మొదటగా, రాష్ట్ర, కేంద్ర స్థాయిలో ప్రత్యేక సమన్వయ వ్యవస్థ ఏర్పాటు చేసి పోలీసు, ఎక్సైజ్, నార్కోటిక్స్, అటవీ, రెవెన్యూ, విద్యా శాఖల మధ్య సమాచార మార్పిడి వేగవంతం చేయాలి.అక్రమ సాగు,రవాణా, నిల్వ,విక్రయాల వెనుక ఉన్న పెద్ద నెట్‌వర్క్‌లను గుర్తించి,వారి ఆర్థిక వనరులను చట్టప్రకారం స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకోవాలి. చిన్న స్థాయి నిందితులను మాత్రమే అరెస్టు చేయడం సరిపోదు, మూలాలను ఛేదించాలి. అలాగే ప్రతి పాఠశాల,కళాశాలలో మాదకద్రవ్యాలపై శాస్త్రీయ అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్, మానసిక ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండాలి. భయపెట్టే ప్రచారం కంటే అవగాహన పెంచే కార్యక్రమాలే ఎక్కువ ఫలితాలిస్తాయి.ఇక వ్యసనానికి గురైన వారికి సులభంగా చేరుకునే డీ-అడిక్షన్ కేంద్రాలు, పునరావాస సేవలు, కుటుంబ కౌన్సెలింగ్‌ను జిల్లా స్థాయిలో బలోపేతం చేయాలి. నిరుద్యోగ యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వయం ఉపాధి అవకాశాలను పెంచాలి. సానుకూల అవకాశాలు పెరిగితే వ్యసనాల బారిన పడే ప్రమాదం తగ్గుతుంది.సోషల్ మీడియా,డార్క్ వెబ్,మెసేజింగ్ యాప్‌ల ద్వారా జరుగుతున్న అక్రమ మాదకద్రవ్యాల విక్రయాలను గుర్తించేందుకు సైబర్ పర్యవేక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయాలి.

**-ప్రజల బాధ్యత కూడా అంతే ముఖ్యం**

ప్రభుత్వం ఎంత కఠిన చర్యలు తీసుకున్నా ప్రజల సహకారం లేకుండా ఈ సమస్యను పూర్తిగా అరికట్టడం కష్టం. తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనలో ఆకస్మిక మార్పులను గమనించాలి. ఉపాధ్యాయులు విద్యార్థులతో నిరంతర సంభాషణ కొనసాగించాలి. యువత మంచి స్నేహాలు,క్రీడలు,సృజనాత్మక కార్యక్రమాల వైపు అడుగులు వేయాలి. అనుమానాస్పద మాదకద్రవ్యాల విక్రయాలు కనిపిస్తే చట్టబద్ధంగా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి.సమాజం మౌనంగా ఉంటే మత్తు మాఫియా బలపడుతుంది. సమాజం అప్రమత్తంగా ఉంటే మత్తు మాఫియాను చిత్తు చేయ్యొచ్చు.దేశ భవిష్యత్తు పార్లమెంటు భవనాల్లో మాత్రమే నిర్ణయించబడదు.అది మన ఇళ్లలో, పాఠశాలల్లో, కళాశాలల్లో,వీధుల్లో,యువత మనసుల్లో రూపుదిద్దుకుంటుంది. ఒక తరం వ్యసనాల బారిన పడితే అది కేవలం కుటుంబాల ఓటమి కాదు,దేశం ఎదుర్కొనే అతిపెద్ద నష్టం.మాదకద్రవ్యాలపై పోరాటం పోలీసు ఆపరేషన్‌గా ముగియకూడదు.అది ప్రజా ఉద్యమంగా మారాలి.ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి. చట్టం వేగంగా పనిచేయాలి.విద్యా వ్యవస్థ చైతన్యం కల్పించాలి.కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలి. సమాజం మౌనం వీడాలి.ఎందుకంటే..ఒక దేశ సంపద భూములు కాదు,భవనాలు కాదు, ఖనిజాలు కాదు.ఆ దేశ యువతే అసలు సంపద.ఆ సంపదను కాపాడటం ప్రతి పౌరుడి రాజ్యాంగ బద్ధమైన, నైతిక బాధ్యత." ఒక మనిషి స్వార్థం...ఒక తరం భవిష్యత్తును బలి తీసుకోకూడదు. మాదకద్రవ్యాలపై గెలిస్తేనే మనం నిజమైన అభివృద్ధి చెందిన సమాజంగా నిలుస్తాం."

# మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కన్నుమూత

-పెద్దికీ మెదక్ తో విడదీయారని బంధం..
-2014 మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ....ఇంచార్జిగా పెద్ది

మెదక్.( జూలై - 31- హంస కలం వార్త )
నర్సంపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ఉద్యమ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కొద్ది సేపటికి క్రితం మరణించారు.ఆయన మృతి చెందడంపట్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్ మల్లికార్జున్ గౌడ్, ఆకీ రెడ్డి కృష్ణారెడ్డి,మామిళ్ళ ఆంజనేయులు సంతాపం వ్యక్తం చేశారు. 2014 లో జరిగిన మెదక్ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఇంచార్జిగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వ్యవహరించారు. మెదక్ లో గతం లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో టి ఆర్ఎస్ పార్టీ ఇంచార్జిగా ఉన్నారు. అప్పటి మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్,తో పాటు తెరాస కౌన్సిలర్ల గెలుపుకు...ఎంతో కృషి చేశారు. వుండి అందరి తో కలుపుగోలుగా ఉండి తెరాస అభ్యర్థుల గెలుపుకోసం కృషిచేశారు.మీడియా తో వ్యక్తిగతంగా నాతో పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబ సభ్యులుగా ఉన్నారు.ఆయన మరణం తెలంగాణ కు తీరని లోటు. ఉద్యమకారులకు పెద్దన్నగా వ్యవహరించారు.ఆయన మరణం తీవ్రంగా కలిచి వేస్తుంది.పెద్ధిని బతికించేందుకు యశోద ఆసుపత్రికి మాజీ సిఎం కేసీఆర్ స్వయంగా చేరుకొని డాక్టర్ లతో మాట్లాడారు. చికిత్స పొందుతూ కొద్ది సేపటి క్రితం పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి చెందారు.పెద్ది ని బతికించేందుకు మాజీ సీఎం కేసీఆర్ కేటీఆర్.. హరీష్ రావు లు చేసిన కృషి...మర్చిపోలేనిది.



# ఆప్త మిత్రుడిని, ఉద్యమ సహచరుడిని కోల్పోయాను





-పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్
-తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన మలిదశ పోరాటంలో వరంగల్ జిల్లా ఉద్యమంలో తనతోపాటు కలిసి నడిచిన జ్ఞాపకాలను స్మరించుకున్న కేసీఆర్

( జూలై - 31- హంస కలంవార్త )
పెద్దిని బతికించుకోవడానికి పార్టీ చేసిన విశ్వప్రయత్నాలూ, డాక్టర్లు చేసిన కృషి విఫలం కావడం పట్ల కేసీఆర్ మనోవేదన తెలంగాణనే శ్వాసగా, నీతి నిజాయితీతో ప్రజాజీవనం సాగించిన పెద్ది రాజకీయ ప్రస్థానం ఆదర్శప్రాయమన్నారు పోరాటాల ఖిల్లా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని నర్సంపేట గడ్డపై బీఆర్ఎస్ గులాబీ జెండాను ఎగురవేసి, మొక్కవోని ధైర్యంతో ఉద్యమించిన ధీరుడు సుదర్శన్ రెడ్డి అని కొనియాడిన కేసీఆర్ ఉద్యమకాలం నుంచి చివరిశ్వాస వరకూ గులాబీ జెండా నీడలో, పార్టీ అడుగుజాడల్లో నడిచిన పెద్ది, అటు పోరాటంలోనూ, ఇటు నియోజకవర్గ అభివృద్ధిలోనూ తనకంటూ చెరగని ముద్ర వేసుకున్నాడని, పార్టీ పట్ల అత్యంత విధేయతో పనిచేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని కేసీఆర్ ఆవేదన పోలీసు ఒత్తిళ్లు, నాన్-బెయిలబుల్ కేసులు, జైలు నిర్బంధాలకు కూడా లొంగని పెద్ది సుదర్శన్ రెడ్డి ఉద్యమ పటిమ, ధైర్య సాహసాలు, స్ఫూర్తి, ఆయన చేసిన సేవలు నియోజకవర్గ కార్యకర్తలు ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకుంటాయి పెద్దిని కోల్పోయి శోక తప్త హృదయులైవున్న భార్యాపిల్లలకు పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చిన కేసీఆర్ నియోజకవర్గ పార్టీ కార్యకర్తలు ఈ కష్ట సమయంలో ధైర్యంగా వుండాలని అధినేత సూచన పెద్ది సుదర్శన్ రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, పెద్ది కుటుంబ సభ్యులకు, నియోజకవర్గ కార్యకర్తలు అభిమానులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన కేసీఆర్

## విరమణ పొందిన పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు పలికిన సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్





( జూలై - 31- హంస కలంవార్త )
సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని ఆడిటోరియంలో పదవీ విరమణ పొందిన ఏడుగురు (07) పోలీస్ అధికారులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా.యం. రమేష్, ఐపీఎస్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన అధికారులు తమ సుదీర్ఘ సేవా కాలంలో ప్రజలకు, పోలీస్ శాఖకు అందించిన విశిష్ట సేవలను కొనియాడారు. శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజా సేవ, నేర నియంత్రణతో పాటు శాఖ అభివృద్ధికి వారు చేసిన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. వారి సేవాభావానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని, తమ అనుభవాన్ని సమాజ శ్రేయస్సు కోసం వినియోగించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు, సహచర అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని ఆత్మీయంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డీసీపీ (అడ్మిన్) టి. అన్నపూర్ణ, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్ డీసీపీ కె. పుష్ప, డీసీపీ (కార్ హెడ్క్వార్టర్స్) పి. సంజీవ్, ఏడీసీపీ షమీర్, సీఏఓ (అకౌంట్స్) వెంకట్ రెడ్డి, ఏఓ (అడ్మిన్) శ్రీమతి వై.వి.ఎస్. జ్యోతిర్మణి, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ హిమాకర్, కో-ఆపరేటివ్ సొసైటీ ఇన్‌చార్జి ఎస్ఐ జి. మల్లేశం తదితరులు పాల్గొని విరమణ పొందిన అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

-విరమణ పొందిన పోలీస్ అధికారుల వివరాలు
క్రమ సంఖ్య హోదా ఉ జనరల్ నెం. అధికారి పేరు విధులు నిర్వహించిన స్థలం
1 ఎస్ఐ-581 ఆర్. కిషన్ సింగ్ మొయినాబాద్ పోలీస్ స్టేషన్
2 ఎస్ఐ-1556 ఎల్. రాజేశ్వర్ షాద్‌నగర్ పోలీస్ స్టేషన్
3 ఆర్ఎస్ఐ-6752 మహమ్మద్ అబ్దుల్ ఖాదీర్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్
4 ఆర్ఎస్ఐ-6753 మహమ్మద్ మక్సూద్ ఘోరీ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్
5 ఆర్ఎస్ఐ-6756 మహమ్మద్ అబ్దుల్ జలీల్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్
6 ఎస్ఐ-2226 మహమ్మద్ నూర్ ఉద్దీన్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఆర్‌జీఐఏ
7 హెచ్‌సీ-2602 గెనుగుల రమేష్ రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్

# పద్మశాలి సంఘం అధ్యక్షుడికి సన్మానం

కామారెడ్డి, ( జూలై - 31- హంస కలంవార్త )
కామారెడ్డి జిల్లాదోమకొండ పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా ఎన్నికైన అందే గణేష్ ను శు క్రవారం మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అనంతరెడ్డి, సీనియర్ నాయకులు అండెం శంకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు బత్తిని సిద్ధ రాములు, పార్టీ పట్టణ అధ్యక్షుడు సీతారాం మదు, నాయకులు, అబ్రబోయిన స్వామి,చంద్ర రెడ్డి, నయీమ్ తదితరులున్నారు.



### సమయానికి స్పందించిన ఎన్డీఆర్ఎఫ్ - గర్భిణికి నూతన జీవితం

-పెద్దగొల్లగూడెం నుండి వాజేడుకి పడవలో తరలింపు - 108లో ఆసుపత్రికి
-వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రాధాన్యతా సహాయక చర్యలు



వాజేడు ( జూలై - 31- హంస కలంవార్త ).
గోదావరి నది వరదల కారణంగా రాకపోకలు నిలిచిపోయిన సమయంలో ప్రసవ వేదనతో బాధపడుతున్న ఓ గర్భిణిని ఎన్డీఆర్ఎఫ్ బృందం సమయస్ఫూర్తితో స్పందించి సురక్షితంగా రక్షించింది.వరద నీరు రోడ్డు మార్గాన్ని పూర్తిగా తెగదీయడంతో ములుగు జిల్లా వాజేడు మండలం పెద్దగొల్లగూడెం గ్రామానికి చెందిన గర్భిణి అత్యవసర పరిస్థితిలో చిక్కుకుంది. సమాచారం అందిన వెంటనే రంగంలోకి దిగిన ఎన్డీఆర్ఎఫ్ బృందం ప్రత్యేక పడవ ద్వారా గర్భిణిని వరద నీటి మధ్య నుండి సురక్షిత ప్రాంతానికి తరలించింది.అక్కడి నుండి 108 అంబులెన్స్ ద్వారా సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తక్షణ వైద్య చికిత్స అందేలా చర్యలు చేపట్టారు.తల్లీబిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, వరద ప్రభావిత ప్రాంతాల్లో గర్భిణులు, చిన్నపిల్లలు, వృద్ధులు అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి ప్రాధాన్యత ఇస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు.ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ వరద నీటిలోకి వెళ్లవద్దని, అధికారుల సూచనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.ఎన్డీఆర్ఎఫ్ బృందం చూపిన చొరవపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. సమయానికి వచ్చి ప్రాణాలు కాపాడారు అని కొనియాడారు.

### ఆన్‌లైన్ గేమింగ్ పేరుతో మోసం చేస్తున్న ఇద్దరు అరెస్ట్


-కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




కామారెడ్డి, ( జూలై - 31- హంస కలంవార్త )
వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ లింక్లు పంపి పెట్టుబడుల పేరుతో ఇద్దరు వ్యక్తులు మోసం చేశారు. వీరి మోసాన్ని పసిగట్టిన పోలీసులు వారిని కటకటాల లో వేశారు.వాట్సప్ ద్వారా ఆన్లైన్ గేమింగ్ లింక్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో కేసు వివరాలు వెల్లడించారు. వాట్సాప్ ద్వారా ఆన్‌లైన్ గేమింగ్ లింకులు పంపి అమాయకుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారనే సమాచారంతో రామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్ ఆధ్వర్యంలో కామారెడ్డి రూరల్ సీఐ శ్రీధర్, సీసీఎస్ సీఐ రామన్, రామారెడ్డి ఎస్సై మురళి నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేశాయి. దర్యాప్తులో భాగంగా కామారెడ్డి బస్టాండ్ వద్ద విశాఖపట్నం వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించగా అసలు విషయం బయటపడింది. ప్రధాన నిందితుడు భూక్య నవీన్ అలియాస్ నరేష్ విదేశాల్లోని ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న సమయంలో ఆన్‌లైన్ గేమింగ్ వెబ్‌సైట్‌కు సంబంధించిన వివరాలు, మొబైల్ నంబర్ల డేటాను సేకరించాడు.భారత్‌కు తిరిగి వచ్చిన తర్వాత సహ నిందితుడు భూక్య ప్రవీణ్‌తో కలిసి వాట్సాప్ ద్వారా పలువురికి గేమింగ్ లింకులు పంపి పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని నమ్మించారు. బాధితులకు యూజర్ ఐడీలు సృష్టించి వెబ్‌సైట్‌లో డబ్బు జమ చేసేలా ప్రోత్సహిస్తారని వారు వివరించారు.

## శంషాబాద్ రైల్వే స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వృద్ధుడి మృతి

రాజేంద్రనగర్ ( జూలై - 31- హంస కలంవార్త ).
శంషాబాద్ పట్టణంలోని ఉందా నగర్ రైల్వే స్టేషన్ వద్ద 55 నుండి 60 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైనట్లు ఆర్జీఐఏ పోలీసులు తెలిపారు. మృతి చెందిన వృద్ధుడి వివరాలు తెలిస్తే శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తును ప్రారంభించారు.



# రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు

-లబ్ధిదారుల వివరాలను వెంటనే పంపించాలి
-గడువులోగా ప్రక్రియ పూర్తి చేయాలి
-అర్హుల ఎంపికలో పూర్తి పారదర్శకత పాటించాలి
-జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

హంస కలం వార్త:
ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం లక్ష్యాలను సకాలంలో సాధించాలంటే క్షేత్రస్థాయిలో అధికారులు మరింత అప్రమత్తంగా పనిచేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ స్పష్టం చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, ఇన్చార్జి పిడి హౌసింగ్ గోపాల్ నాయక్ లతో కలిసి హౌసింగ్ ఏఈలు, వివిధ శాఖల జిల్లా అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల రెండో విడత లబ్ధిదారుల వివరాల ఎంపిక తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అధికారులు వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పథకం అమలులో పారదర్శకత, వేగం, సమర్థతకు ప్రాధాన్యతనిస్తూ అర్హులైన లబ్ధిదారులకు సకాలంలో ప్రయోజనాలు అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేసి, అర్హుల పూర్తి వివరాలను నిర్ణీత గడువులోగా జిల్లా కేంద్రానికి పంపించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయడానికి అవసరమైన చర్యలను ముమ్మరం చేయాలని, జిల్లాలోని అన్ని మండలాల్లో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి అందిన ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించాలని ఆదేశించారు. ఫీల్డ్ వెరిఫికేషన్‌ను వేగవంతంగా పూర్తి చేసి అర్హుల తుది జాబితాలను సిద్ధం చేసి వెంటనే జిల్లా కలెక్టరేట్‌కు పంపించాలని సూచించారు. గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలు, గృహరహిత కుటుంబాలు, అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన అర్హులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి రెండో విడతలో ప్రాధాన్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల వివరాలను పంపించడంలో ఎలాంటి జాప్యానికి తావివ్వొద్దని స్పష్టం చేశారు. మండలాల వారీగా అర్హుల జాబితాలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, అవసరమైన అన్ని వివరాలతో వెంటనే జిల్లా కేంద్రానికి సమర్పించాలని సూచించారు. సమాచారం పంపడంలో నిర్లక్ష్యం లేదా ఆలస్యం జరిగితే పథకం అమలు కూడా జాప్యానికి గురయ్యే అవకాశం ఉంటుందని, ప్రతి అధికారి తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ అర్హుల ఎంపికలో పూర్తి పారదర్శ కతను కొనసాగించాలని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అనర్హులు జాబితాలో చోటు దక్కకుండా, అదే సమయంలో నిజమైన అర్హులు ఒక్కరూ మినహా యింపుకు గురికాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన చేపట్టాలని ఆదేశించారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వానికి పంపించి రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని, పథకం అమలులో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనమే విజయానికి మూలమని, ప్రతి అధికారి ప్రజలకు జవాబుదారిగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో డిపిఓ శ్రీరాములు, హౌసింగ్ ఏఈలు ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## నాలుగు ప్రాణాలను కాపాడిన పోలీసులు



హంస కలం వార్త
నాలుగు నిమిషాల్లో చేరుకుని.. చైతన్యపురి పోలీసులు నలుగురు ప్రాణాలను కాపాడిన ఘటన తాజాగా వెలుగు చూసింది. డయల్-100కు అత్యవసర సమాచారం అందిన వెంటనే కేవలం నాలుగు నిమిషాల్లో ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, మూసీ నదిలోకి దూకేందుకు ప్రయత్నిస్తున్న ఓ మహిళతో పాటు ఆమె ముగ్గురు చిన్నారులను సురక్షి తంగా రక్షించారు. పోలీసుల వివరాల ప్రకారం.. డయల్-100కు సమాచారం అందిన వెంటనే చైతన్యపురి పెట్రోల్ మొబైల్-1 సిబ్బంది మహిళా పోలీసు కానిస్టేబుల్ ఎం. చంద్రకళ, హోంగార్డ్ జె. బాలరాజు వేగంగా స్పందించి ఘటనాస్థలికి చేరుకున్నారు. అక్కడ ఇప్పటికే ఉన్న హైడ్రా బృందంతో కలిసి సహాయక చర్యలు చేపట్టి, మహిళతో పాటు ఆమె ముగ్గురు పిల్లలను సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. అనంతరం బాధిత మహిళకు కౌన్సెలింగ్ నిర్వహించిన పోలీసులు, పరిస్థితిని చక్కదిద్దిన తర్వాత ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోలీసుల సమయస్ఫూర్తి, వేగవంతమైన చర్యల వల్ల నాలుగు ప్రాణాలు సురక్షితంగా బయటపడటంతో స్థానికులు పోలీసులను అభినందించారు. ఈ ఘటనలో అత్యంత చాకచక్యంగా స్పందించి ప్రాణాలను కాపాడిన చైతన్యపురి పోలీసు సిబ్బందిని మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి ప్రత్యేకంగా అభినందించారు.

## తెలంగాణలో SIR ప్రక్రియ గడువు ఆగస్టు 10 వరకు పొడిగింపు



హంస కలం వార్త
తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొనసాగుతున్న SIR ప్రక్రియ షెడ్యూల్‌ను సవరిస్తూ కొత్త ఉత్తర్వులు జారీ చేసింది. తాజా షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 10వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయనున్నారు. అనంతరం ఆగస్టు 10 నుంచి సెప్టెంబర్ 9 వరకు కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం ఉంటుంది. అందిన దరఖాస్తులను పరిశీలించి అక్టోబర్ 8 నాటికి పరిష్కరించనుండగా, అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితాను ప్రచురిం చనున్నారు. రాజకీయ పార్టీల విజ్ఞప్తులు, క్షేత్రస్థాయిలో కొనసాగుతున్న వెరిఫికేషన్ ప్రక్రియను దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సంఘం ఈ సవరించిన షెడ్యూల్‌ను ప్రకటించింది.

## నియామకాల జాప్యంతో మహిళా-శిశు సంక్షేమ శాఖ కుదేలు

-అనాథ,చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

హంస కలం వార్త
రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖలో నెలకొన్న ఖాళీలు, పెండింగ్‌లో ఉన్న నియామకాల కారణంగా పిల్లల సంరక్షణ సేవలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. అనాథలు, నిరాశ్రయులు, వేధింపులకు గురైన చిన్నారులకు అవసరమైన సేవలు అందించాల్సిన కీలక వ్యవస్థలు సిబ్బంది కొరతతో సరిగా పనిచేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో చిన్నారుల సంక్షేమం పై తీవ్ర ప్రభావం పడుతోందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు (CWCs), జువెనైల్ జస్టిస్ బోర్డులు (JJBs), మిషన్ వాత్సల్య (వీఱంంఱశీఅ ఎఖ్యశ్రీఖు) కింద భర్తీ చేయాల్సిన పలు పోస్టులు చాలా కాలంగా ఖాళీగానే ఉన్నాయి. ఇప్పటికే పదవీకాలం ముగిసిన చైల్డ్ వెల్ఫేర్ కమిటీల స్థానంలో కొత్త కమిటీల నియామక ప్రక్రియను పూర్తి చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోందని తెలుస్తోంది. దీంతో చిన్నారులకు సంబంధించిన అనేక కేసుల విచారణ, నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని సమాచారం. మిషన్ వాత్సల్య పథకం కింద అవసరమైన నియామకాలకు ఆర్థిక శాఖ నుంచి అనుమతులు వచ్చినప్పటికీ, నియామక ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. "బ్యాన్ ఆర్డర్స్" పేరుతో నియామకాలను నిలిపివేస్తున్నారని, దీనివల్ల జిల్లాల్లో అవసరమైన సిబ్బంది అందుబాటులో లేక సేవలు మందగిస్తున్నాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. అయితే కొన్ని జిల్లాల్లో మాత్రం ప్రత్యేక అనుమతులతో లేదా స్థానిక స్థాయిలో నియామకాలు జరిగినట్లు ప్రచారం ఉండగా, మరికొన్ని జిల్లాల్లో ఎలాంటి పురోగతి లేకపోవడం సమాన అవకాశాలపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. దీంతో శాఖ పనితీరుపై విమర్శలు వ్యక్తమవు తున్నాయి. సమయానికి నియామకాలు చేపట్టకపో వడంతో అనాథలు, సంరక్షణ అవసరమైన చిన్నా రులు, బాల కార్మికులు, బాల్య వివాహాలు, బాలలపై దాడులు వంటి సున్నితమైన కేసుల పరిష్కారంలో ఆలస్యం ఏర్పడుతోంది. పిల్లల రక్షణ, పునరావాసం, న్యాయపరమైన సంరక్షణ వంటి



అంశాలు ప్రభావి తమవుతున్నాయని బాలల హక్కుల కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. అత్యవసరంగా ఖాళీలను భర్తీ చేసి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, జువెనైల్ జస్టిస్ బోర్డులు, మిషన్ వాత్సల్య సిబ్బంది నియామకాలను పారదర్శకంగా పూర్తి చేయాలని బాలల హక్కుల కోసం పనిచేస్తున్న సంస్థలు, సామా జిక కార్యకర్తలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. లేదంటే వేలాది మంది అనాథ, నిరాశ్రయ చిన్నారుల భవిష్యత్తు మరింత అనిశ్చితిలో పడే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు

## తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి అవకాశాలు

-అమెరికాలోని వైనరీని పరిశీలించిన మంత్రి జూపల్లి కృష్ణారావు
-రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో వైనరీల ఏర్పాటుకు అవకాశం
-ద్రాక్ష రైతులకు ప్రోత్సాహం.. స్థానికంగా ఉపాధి అవకాశాలు

హంస కలం వార్త
తెలంగాణలో వైన్ టూరిజం అభివృద్ధికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నట్లు అబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.అమెరికా పర్యటనలో భాగంగా వర్జీనియాలోని లీస్‌బర్గ్‌లో ఉన్న స్టోన్ టవర్ వైనరీని మంత్రి సందర్శించారు. సెల్లార్ టూర్‌లో పాల్గొని వైనరీ నిర్వహణ, వైన్ తయారీ ప్రక్రియను అధ్యయనం చేశారు.అమెరికా పర్యటనలో భాగంగా వర్జీనియాలోని అష్‌బర్న్‌లో ఉన్న ఓ వైనరీని మంత్రి సందర్శించి, అక్కడి నిర్వహణ, వైన్ తయారీ విధానాలను అధ్యయనం చేశారు. వైనరీ ప్రతినిధులతో మాట్లాడి ద్రాక్ష సాగు, వైన్ తయారీకి అనువైన రకాలు, ప్రాసెసింగ్, ఫెర్మెంటేషన్, నిల్వ, బాట్లింగ్, నాణ్యతా ప్రమాణాలు, మార్కెటింగ్ తదితర అంశాలపై ఆరా తీశారు. ద్రాక్ష తోటలు, వైనరీలను పర్యాటకంతో అనుసంధానిస్తూ గైడెడ్ టూర్లు, హాస్పిటాలిటీ, సందర్శకులకు ప్రత్యేక అనుభూతులను కల్పిస్తున్న విధానాన్ని పరిశీలించారు.హైదరాబాద్‌కు సమీపంలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో ద్రాక్ష తోటలు, వైనరీల ఆధారిత పర్యాటక అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో వాతావరణ పరిస్థితులు, ద్రాక్ష సాగుకు



అనుకూలత, స్థలాల ఎంపిక, పెట్టుబడి నమూనాలను అధ్యయనం చేసి ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.వైన్ టూరిజం ద్వారా పర్యాటకులకు వినూత్న అనుభూతిని అందించడంతో పాటు ద్రాక్ష రైతులకు ప్రోత్సాహం, ప్రైవేటు పెట్టుబడుల ఆకర్షణ, స్థానికంగా ఉపాధి అవకాశాల కల్పనకు అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు.తెలంగాణ పర్యాటక విధానం 2025--30లో భాగంగా రాష్ట్రంలో వినూత్న పర్యాటక ఉత్పత్తులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. తెలంగాణ టూరిజం కాన్‌క్లేవ్‌లో రూ.15 వేల కోట్లకు పైగా పెట్టుబడులతో పలు పర్యాటక ప్రాజెక్టులకు ఒప్పంద ప్రతిపాదనలు వచ్చాయని, వాటిలో రాష్ట్రంలోనే తొలిసారిగా వైనరీ వాక్‌త్రూ అనుభూతితో కూడిన వైన్‌యార్డ్ రిసార్ట్ కూడా ఉందన్నారు. ఇందులో ద్రాక్ష సాగు, వైన్ తయారీ, బాట్లింగ్ వరకు మొత్తం ప్రక్రియను సందర్శకులు ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించడంతో పాటు సంప్రదాయ పద్ధతిలో ద్రాక్షను తొక్కే 'గ్రేప్ స్టాంపింగ్' అనుభూతిని కూడా పొందవచ్చన్నారు.అంతర్జాతీయంగా విజయవంతమైన నమూనాలు, అత్యుత్తమ విధానాలను అధ్యయనం చేసి, నిబంధనలకు అనుగుణంగా ద్రాక్ష తోటలు, వైనరీలు, హాస్పిటాలిటీ, స్థానిక వంటకాలను అనుసంధానిస్తూ తెలంగాణకు అనువైన వైన్ టూరిజం నమూనాను అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలిస్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మంత్రి వెంట ప్రభుత్వ విప్ యెన్నెం శ్రీనివాస్ రెడ్డి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఉన్నారు.

# ఆరగొండలో వర్షాల నష్టాన్ని పరిశీలించిన అధికారులు





హంస కలం వార్త

గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాజంపేట మండల పరిధిలోని ఆరగొండ గ్రామంలో దెబ్బతిన్న ఇళ్లను, నూతనంగా పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను మండల ప్రత్యేక అధికారి (ఏడీఏ) అపర్ణ, ఎంపీడీవో బి. సూర్యాజీ, గ్రామ సర్పంచ్ ఎర్ర విక్రాంత్ రెడ్డి శుక్రవారం సంయుక్తంగా పరిశీలించారు. వర్షాల వల్ల నష్టపోయిన ఇళ్లను సందర్శించిన అధికారులు బాధిత కుటుంబాలను పరామర్శించి, జరిగిన నష్టంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రమాదకర స్థితిలో ఉన్న ఇళ్లలో నివసించకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలోని కాలనీల్లో వర్షపు నీరు నిల్వ లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మురుగునీటి పారుదల వ్యవస్థ సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య పనులను వేగవంతం చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. అనంతరం గ్రామంలో నూతనంగా పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన అధికారులు, లబ్ధిదారులతో మాట్లాడి నిర్మాణాల నాణ్యత, సౌకర్యాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రవి, పంచాయతీ కార్యదర్శి, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో వేధింపులు.. యువకుడిపై కేసు నమోదు

హంస కలం వార్త

ప్రేమ పేరుతో ఓ యువతిని వేధించడం, డబ్బులు డిమాండ్ చేయడం, వ్యక్తిగత ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరించడం, వంటి మానసిక వేధింపులకు గురి చేసిన యువకుడిపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. బోడుప్పల్‌కు చెందిన ఓ యువతికి ఆరు సంవత్సరాల క్రితం ఇంటర్ కాలేజీ స్నేహితుల ద్వారా నాచారానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారి కొంతకాలం ఇద్దరూ రిలేషన్‌షిప్‌లో ఉన్నారు. ఈ సమయంలో ప్రశాంత్ తరచూ యువతి వద్ద డబ్బులు డిమాండ్ చేసేవాడని, ఇవ్వకపోతే ఆమె వ్యక్తిగత ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ బెదిరించి పలుమార్లు నగదు తీసుకున్నట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొంది. అనంతరం 2024లో యువతి అతనితో ఉన్న సంబంధాన్ని పూర్తిగా ముగించుకున్నప్పటికీ, ప్రశాంత్ వేధింపులు ఆపలేదని ఫిర్యాదులో తెలిపింది. కాలేజీ వద్దకు వచ్చి వెంటపడటం, పదేపదే ఫోన్ కాల్స్, మెసేజ్‌లు చేయడం, అలాగే తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో యువతి ఫొటోలను పోస్టు చేస్తూ మానసికంగా వేధించినట్లు ఆరోపించింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.

## ఫిర్యాదులు వస్తే ఎలాంటి ఉపేక్ష ఉండదు: సీపీ సజ్జనార్

హంస కలం వార్త



పోలీసు అధికారులపై లైంగిక వేధింపులు లేదా అక్రమ సంబంధాలపై ఫిర్యాదులు వస్తే ఎలాంటి ఉపేక్ష ఉండదని తాజాగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం చేయడమే హైదరాబాద్ పోలీసుల ప్రధాన బాధ్యత అని వెల్లడించారు. ఈ రోజు ఓల్డ్ సిటీలోని మహంకాళి అమ్మవారి శిఖర పూజలో పాల్గొన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసులో దర్యాప్తు పూర్తిగా నిష్పక్షపాతంగా కొనసాగుతోందని తెలిపారు. ఎవరి హోదా ఎంత ఉన్నప్పటికీ, పోలీసు అధికారులపై అక్రమ సంబంధాలు లేదా లైంగిక వేధింపుల ఆరోపణలు నిర్ధారణకు వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరి ంచారు. జూబ్లీహిల్స్, మలక్‌పేట్, దోమలగూడ, ట్రైనీ ఐపీఎస్‌కు సంబం ధించిన ఫిర్యాదుల కేసుల్లో ఇప్పటికే సంబంధిత అధికారులను సస్పెండ్ చేసినట్లు వెల్లడిం చారు. స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) ద్వారా విచారణ జరిపించి, ఆరోపణలు రుజువైన వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుం టున్నామని చెప్పారు. పోలీస్ శాఖకు మచ్చ తీసుకొచ్చే విధంగా ఎవరైనా వ్యవహరిస్తే సహించ బోమని స్పష్టం చేసిన ఆయన, విధి నిర్వహణలో క్రమశిక్షణతో వ్యవహరి ంచాలని పోలీసు సిబ్బందికి సూచించారు. యూనిఫాం అడ్డుపెట్టుకుని వ్యక్తిగతంగా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవలి కాలంలో పోలీసు శాఖలో వరుసగా లైంగిక వేధింపుల ఆరోపణలు వెలుగులోకి రావడం రాష్ట్రవ్యా ప్తంగా చర్చనీయా ంశమైంది. బాధితుల ఫిర్యాదుల ఆధారంగా పలువురు పోలీసు అధికారులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటున్నప్పటికీ, ఇలాంటి ఘటనలు పునరావృతం కావడం పోలీసు శాఖప్రతిష్ఠపై ప్రభావం చూపుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

-పేపర్ లీక్కు పాల్పడితే రూ10 కోట్ల జరిమానా



హంస కలం వార్త

పబ్లిక్ పరీక్షల్లో అక్రమ పద్ధతులను నివారించేందుకు ఉద్దేశించిన యాంటీ పేపర్ లీక్ బిల్లును గురువారం పార్లమెంట్ ఆమోదించింది. ఈ బిల్లు ఇప్పటికే బుధవారం లోక్సభలో ఆమోదం పొందింది. కాంగ్రెస్ నేతృత్వ ంలోని ప్రతిపక్ష పార్టీలు వాకౌట్ చేసినప్పటికీ రాజ్యసభలో మూజువాణి ఓటుతో పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (అక్రమ పద్ధతుల నివారణ) సవరణ బిల్లును ఆమోదించారు. కాగా, సవరించిన ఈ బిల్లు ప్రకారం పరీక్ష పేపర్ల లీక్కు పాల్పడే వారికి కఠిన శిక్షలు విధిస్తారు. పేపర్ల లీక్ లు, పరీక్షల్లో అక్రమాలకు పాల్పడే వారికి కనీసం 5 ఏండ్లు, గరిష్ఠంగా 10 ఏండ్లు కారాగార శిక్ష విధిస్తారు. దీనితో పాటు రూ. 50 లక్షల జరిమానా విధిస్తారు. ప్రశ్నపత్రాల లీకేజీకి సంబంధించిన వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వారికి ఏడేండ్ల కనీస శిక్షతో పాటు రూ.10 కోట్ల జరిమానా విధిస్తారు.

# మామిడి తోటలో గంజాయి ముఠా పై పోలీసుల దాడి

-నేర చరిత్ర ఉన్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

-బైక్, మొబైల్ స్వాదీనం

-పరారీలో ప్రధాన నిందితుడు

హంస కలం వార్త

సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో మాదకద్రవ్యాల నియంత్రణపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు కోదాడ టౌన్ పోలీసులు నిర్వహించిన ఆకస్మిక దాడిలో భారీగా గంజాయి పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ పట్టణ శివారులోని దుర్గాపురం ఎక్స్ రోడ్ సమీపంలో గల ఖమ్మం బైపాస్ పక్కన ఉన్న తూములూరి శ్రీనివాసరావు మామిడి తోటలో పోలీసులు దాడి నిర్వహించారు. గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.పట్టుబడిన నిందితులను కోదాడ పట్టణానికి చెందిన అవిడి రాఘవ,పంది వినోద్ గా గుర్తించారు.వినోద్ విద్యార్థి కాగ, రాఘవ రజక వృత్తిని నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.వారి వద్ద నుండి 2 కిలోల గంజాయి, గంజాయి ప్యాకింగ్ చేసే సామాగ్రి, బైక్, మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు నిందితులను విచారించగా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. వీరు జూలై 29న ఆలయాలపురంనకు చెందిన మద్దె రవితేజ వద్ద నుండి గంజాయి కొనుగోలు చేసినట్లు తేలింది. దానిలో కొంత విక్రయించగా, మిగిలిన దాన్ని స్వయంగా వినియోగించుకోవడంతో పాటు చిన్న ప్యాకెట్లుగా మారుస్తుండగా పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు మద్దె రవితేజ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.పట్టుబడిన నిందితులకు తీవ్రమైన నేర చరిత్ర ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అవిడి రాఘవ పై కోదాడ పట్టణంలో నాలుగు గంజాయి కేసులు, చిల్లకల్లు పోలీస్ స్టేషన్‌లో ఒక మర్డర్ కేసు ఉన్నట్లు అలాగే పంది వినోద్ పై గతంలో ఒక పోక్సో (POCSO) కేసు మరియు ఒక గంజాయి కేసు



నమోదై ఉన్నట్లు తేలింది అని పోలీసులు వివరించారు నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరుస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోదాడ టౌన్ పోలీసులు మాట్లాడుతూ పట్టణంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం మరియు వినియోగాన్ని పూర్తిగా అరికట్టేందుకు నిరంతరం ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మాదకద్రవ్యాలకు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా పోలీసు అధికారులకు సమాచారం అందించి, యువత భవిష్యత్తును కాపాడడంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోదాడ పోలీసులు విజ్ఞప్తి చేశారు .

# ఉస్మానియా ఆస్పత్రిలో మద్యం బాటిళ్లు కలకలం

-ఆస్పత్రిలోకి ఎలా వచ్చాయన్న దానిపై విచారణ

హంస కలం వార్త


హైదరాబాద్ ఉస్మానియా ఆస్పత్రి మొదటి అంతస్తులో మద్యం బాటిళ్లు కనిపించడం కలకలం రేపింది. ఆస్పత్రిలోకి అవి ఎలా వచ్చాయన్న దానిపై అధికారులు విచారణ ప్రారంభించగా, భద్రతా లోపాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అనారోగ్యంతో వచ్చే రోగులకు ఆరోగ్య చికిత్సలు చేసి పంపించాల్సిన పెద్దసుపత్రికే అడ్డోగోలు రోగాలు అంటుకున్నాయి. హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రి మొదటి అంతస్తులో మద్యం బాటిళ్లు కనిపించడం సంచలనం రేపింది. ఆసుపత్రి ప్రాంగణంలోకి మద్యం బాటిళ్లు ఎలా వచ్చాయనే దానిపై రోగులు, సందర్శకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలోనే అతిపెద్ద ఆసుపత్రులలో ఒకటిగా కొనసాగుతున్న ఉస్మానియా ఆసుపత్రిలో బీరు బాటిళ్ల వ్యవహారం వెలుగుచూ డటంతో ఆసుపత్రి ప్రతిష్ట, రోగుల భద్రతపై సందేహాలు రేగుతున్నాయి. మద్యం బాటిళ్ల ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తు న్నాయి. ఆసుపత్రి భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు తలెత్తడంతో అధికారులు చర్యలకు సిద్ధమవు



తున్నారు. అసలు ఆసుపత్రిలోకి మద్యం బాటిళ్లు ఎలా వచ్చాయి. ంవాటిని ఎవరు తీసుకొచ్చారన్నదానిపై విచారణ కొనసాగిస్తున్నారు

## భారీ వర్షాలతో నీట మునిగిన వరి పొలాలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి రాజు

హంస కలం వార్త



కోటగిరి మండలంలో గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో నీట మునిగిన వరి పొలాలను కోటగిరి మండల వ్యవసాయ అధికారి రాజు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిశీలి ంచారు. రైతులతో మాట్లాడి పంట పరిస్థితిని తెలుసు కుని, నష్టాన్ని తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు క్రింది సూచనలు చేశారు.నీట మునిగిన వరి పంట పునరుద్ధరణకు రైతులకు సూచనలు చేస్తూ భారీ వర్షాల వల్ల వరి పొలాలు నీటిలో మునిగిన పరిస్థితు ల్లో రైతులు ఈ క్రింది యాజమాన్య పద్ధతులను పాటించాలన్నారు.పొలంలో నిల్వ నీటిని వీలైనంత త్వరగా బయటకు పంపాలని తెలిపారు. వరి మొక్కలు ఎక్కువసేపు నీటిలో మునిగితే వేర్లకు ఆక్సిజన్ అందక పంట దెబ్బతింటుందన్నారు.నీరు తగ్గిన తర్వాత 2--3 రోజుల పాటు పంటను పరిశీలించలన్నారు. పూర్తిగా ఎండిపోయిన లేదా కుళ్లిపోయిన మొక్కలను గుర్తించాలని రైతులకు సలహాలు సూచనలను చేశారు. తక్షణమే యూరియా లేదా ఇతర ఎరువులు వేయవద్దు. మొక్కలు కోలుకున్న తర్వాత మాత్రమే వ్యవసాయ అధికారుల సూచన మేరకు ఎరువులు వేయలన్నారు.పొలంలో బురద తగ్గిన తర్వాత తేలికపాటి కలుపు తొలగింపు లేదా గాలి ప్రసరణకు అనుకూలంగా చర్యలు తీసుకోండి అన్నారు. దీంతో వేర్ల ఎదుగుదల మెరుగుప డుతుందన్నారు. ఆకులు పసుపు రంగులోకి మారితే, 2% యూరియా ద్రావణం లేదా 19:19:19 నీటిలో కరిగే ఎరువును వ్యవసాయ శాఖ సిఫార్సుల మేరకు ఆకులపై పిచికారీ చేయండి అని తెలిపారు. తెగుళ్లు, పురుగుల ఉధృతి కోసం నిరంతరం పరిశీలించాలన్నారు. ముఖ్యంగా బ్యాక్టీరియల్ లీఫ్ బ్లైట్, కాండం తొలిచే పురుగు వంటి సమస్యలు కనిపిస్తే వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించి సిఫార్సు చేసిన మందులనే వాడండి. అని తెలిపారు.పూర్తిగా దెబ్బతిన్న ఖాళీ ప్రాంతాల్లో, అవసరమైతే అదే వయస్సు గల ఆరోగ్యకరమైన వరి మొక్కలతో గ్యాప్ ఫిల్లింగ్ చేసుకోవాలన్నారు.నీరు పూర్తిగా తగ్గి పంట సాధారణ స్థితికి వచ్చిన తర్వాత మాత్రమే ఎరువులు పురుగు మందులను సిఫార్సుల ప్రకారం ఉపయోగిం చాలన్నారు. రైతులు వాతావరణ సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ వ్యవసాయ పనులను నిర్వహించాలని, పంటల్లో పోషక లోపాలు లేదా ఇతర సమస్యలు గమనించిన వెంటనే సమీప వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)లకు మండల వ్యవసాయ అధికారులకు (ఏంఏఓ)లకు సంప్రదిం చాలని సూచించారు. వ్యవసాయ మండలాధికారి రాజు వెంట రైతు సంతోష్ తదితరులు ఉన్నారు.

# మైక్రోసాఫ్ట్ ఆల్‌టైమ్ రికార్డ్ - ఒక్క రోజులోనే రూ.39 లక్షల కోట్లు జంప్!

**జులై 31:**
అమెరికా మార్కెట్ చరిత్రలోనే మునుపెన్నడూ లేని ఒక అద్భుతమైన రికార్డు నమోదైంది. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఏకంగా ఒక్క రోజులోనే తన మార్కెట్ విలువకు దాదాపు 450 బిలియన్ డాలర్లు (సుమారు రూ.39 లక్షల కోట్లు) పెంచుకుని సరికొత్త చరిత్ర సృష్టించింది.వాల్ స్ట్రీట్ ట్రేడింగ్ చరిత్రలో ఏ ఒక్క నమోదిత కంపెనీ కూడా ఒక్క రోజు ఈ స్థాయిలో మార్కెట్ విలువను పెంచుకోలేదు. ఈ సంచలన ర్యాలీతో మైక్రోసాఫ్ట్.. ప్రముఖ ఏఐ చిప్‌మేకర్ 'ఎన్విడియా'ను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అత్యంత విలువైన పబ్లిక్ లిస్టెడ్ కంపెనీగా మళ్లీ తన స్థానాన్ని కైవసం చేసుకుంది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల వెల్లడి తర్వాత మైక్రోసాఫ్ట్ షేర్లు ఒక్కసారిగా 9 శాతం పెరిగాయి. ఫలితంగా ఒక్క రోజులోనే పొందిన ఈ అదనపు మార్కెట్ విలువ, దక్షిణాఫ్రికా, వియత్నాం, టర్కీ వంటి దేశాల మొత్తం స్టాక్ మార్కెట్ విలువల కంటే చాలా పెద్దది కావడం విశేషం.అజూర్ క్లౌడ్ మ్యాజిక్ ఈ చరిత్రాత్మక ర్యాలీ వెనుక ఉన్న ప్రధాన కారణం మైక్రోసాఫ్ట్‌కు చెందిన 'అజూర్' క్లౌడ్ బిజినెస్. విశ్లేషకులు ఊహించిన దానికంటే అజూర్ క్లౌడ్ ఆదాయం మెరుగైన వృద్ధిని కనబరిచింది. గత కొద్ది కాలంగా మైక్రోసాఫ్ట్ ఏఐ మౌలిక వసతులు, డేటా సెంటర్లు, చిప్‌లపై బిలియన్ల కొద్దీ డాలర్లను గుమ్మరిస్తోంది. ఈ భారీ పెట్టుబడులు




నిజంగానే లాభాలను తెచ్చిపెడతాయా అనే సందేహాలకు ఈ ఆర్థిక ఫలితాలు స్పష్టమైన సానుకూల సమాధానాన్ని ఇచ్చాయి. రాబోయే త్రైమాసికంలో కూడా ఏఐ-ఆధారిత క్లౌడ్ సేవల డిమాండ్ బలంగా ఉంటుందని కంపెనీ వేసిన అంచనాలు నిజమయ్యాయి.

# బిజినెస్

## రహదారులపై 4,000 ఎలక్ట్రిక్ బస్సులు




**హైదరాబాద్ :**
ఎలక్ట్రిక్ బస్సుల తయారీ సంస్థ ఒలెక్ష ట్ర గ్రీన్‌టెక్ లిమిటెడ్ (ఓజీఎల్) కీలక మైలురాయిని అధిగమించింది. ఇప్పటి వరకు ఈ సంస్థ.. వివిధ రాష్ట్ర ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థలకు అందించిన ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య 4,000కు చేరింది. హిమాచల్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (హెచ్‌ఆర్‌టీసీ) కోసం 4,000వ బస్సును తయారు చేసి ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్‌వీందర్ సింగ్‌కు అందజేయటం ద్వారా ఈ ఘనతను సాధించినట్లు ఒలెక్ష?ట్ర వెల్లడించింది. అంతేకాకుండా హెచ్‌ఆర్‌టీసీకి అందించిన మొత్తం బస్సుల సంఖ్య 297కి చేరిందని పేర్కొంది. కాగా ఇప్పటి వరకు మరే భారతీయ కంపెనీ ఈ స్థాయిలో ఎలక్ట్రిక్ బస్సులను దేశంలో తయారు చేయలేదని తెలిపింది. వివిధ రాష్ట్రాల ఆర్‌టీసీలకు తాము సరఫరా చేసిన 4,000 ఎలక్ట్రిక్ బస్సులు ఇప్పటి వరకు 73 కోట్ల కిలోమీటర్లు ప్రయాణించి 6.5 లక్షల టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించినట్టు గ్రీన్‌టెక్ తెలిపింది.

# ఇథనాల్ కలపకుంటే లీటర్ పెట్రోల్ ధర రూ.125 అయ్యేది: కేంద్రం

పెట్రోల్‌లో ఇథనాల్ మిశ్రమం కలపకపోయి ఉంటే ఇటీవల పశ్చిమాసియా సంక్షోభం సమయంలో ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర దాదాపు రూ.125కు చేరేదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఇథనాల్ బ్లెండింగ్ వల్ల అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరిగినా వినియోగదారులపై భారం పడలేదని పేర్కొంది. ఈ విధానం కారణంగా లీటర్‌కు దాదాపు రూ.30 వరకు ఆదా అయ్యిందని కేంద్ర పెట్రోలియం శాఖ వెల్లడించింది. పశ్చిమాసియా ఉద్రిక్తతల సమయంలో భారత క్రూడాయిల్ బాస్కెట్ ధర బ్యారెల్‌కు 135 డాలర్ల వరకు చేరిందని తెలిపింది. ఆ పరిస్థితిలో ఇథనాల్ మిశ్రమం లేకుంటే పెట్రోల్ ధర రూ.125కు చేరేదని వివరించింది. అయితే ప్రస్తుతం ప్రతి లీటర్‌లో 20 శాతం దేశీయంగా ఉత్పత్తి చేసిన ఇథనాల్‌ను కలపడం వల్ల ఢిల్లీలో పెట్రోల్ ధర రూ.94.77కే పరిమితమైందని పేర్కొంది. ఇథనాల్ బ్లెండింగ్‌తో ముడిచమురు దిగుమతులపై ఆధారపడటం తగ్గుతోందని కేంద్రం వెల్లడించింది. ఇప్పటివరకు ఈ కార్యక్రమం వల్ల రూ. 1.97 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం ఆదా అయినట్లు తెలిపింది. అలాగే 950 లక్షల మెట్రిక్ టన్నుల కుపైగా కార్బన్ డైఆక్సైడ్ ఉద్గారాలు తగ్గాయని పేర్కొంది. రైతులు, డిస్టిలరీలకు రూ.1.66 లక్షల కోట్లకుపైగా చెల్లింపులు జరిగాయని వెల్లడించింది.




ఆహార భద్రతకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మిగులు ధాన్యాన్నే ఇథనాల్ తయారీకి వినియోగిస్తున్నామని కేంద్రం స్పష్టం చేసింది. ప్రజా పంపిణీ వ్యవస్థ, జాతీయ ఆహార భద్రత చట్టం, సంక్షేమ పథకాల కోసం అవసరమైన ధాన్యాన్ని మళ్లించడం లేదని తెలిపింది. మానవ వినియోగానికి పనికిరాని ధాన్యం, విరిగిన బియ్యాన్ని కూడా ఈ కార్యక్రమంలో వినియోగిస్తున్నట్లు వివరించింది

# జెర్సీ రంగు మార్పు వివాదంలో ట్విస్ట్- వివరణకు ఆదేశించిన హాకీ ఇండియా అధ్యక్షుడు

**ఇంటర్నెట్ డెస్క్:**
భారత హాకీ జట్ల జెర్సీ రంగు మార్పు వివాదం కొత్త మలుపు తిరిగింది. ఈ అంశంపై ఎగ్జిక్యూటివ్ బోర్డు అధికారులను వివరణ ఇవ్వాలని ఆదేశిస్తూ హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ లేఖ రాశారు. భారత పురుషులు, మహిళల జట్ల నీలం జెర్సీని కాషాయ రంగులోకి మార్చే నిర్ణయాన్ని ఎగ్జిక్యూటివ్ బోర్డు ముందుకు తీసుకురాకుండానే అమలు చేశారని, తనకు కూడా ముందస్తు సమాచారం ఇవ్వలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. అయితే ఇప్పటి వరకు ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన టిర్కీ.. తాజాగా దీనిపై వివరణ ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేయడం చర్చకు దారి తీసింది. జాతీయ జట్టు గుర్తింపుతో ముడిపడిన ఇలాంటి కీలక నిర్ణయాలు ఎన్నికైన నాయకత్వం, ఎగ్జిక్యూటివ్ బోర్డుతో చర్చించిన తర్వాతే తీసుకోవాల్సిందని టిర్కీ పేర్కొన్నారు. ఈ అంశంపై ఒడిశా ప్రభుత్వం కూడా తనను వివరణ కోరిందని, అందుకే నిర్ణయం ఎలా తీసుకున్నారు? ఎలాంటి ప్రక్రియ అనుసరించారు? ఎవరి అనుమతితో అమలు చేశారనే వివరాలను లిఖితపూర్వకంగా ఇవ్వాలని అధికారులను ఆదేశిం చారు. తదుపరి మెయిల్‌లో కూడా ఆయన ఐదు కీలక ప్రశ్నలు సంధిస్తూ, బోర్డు సభ్యులకు సమా చారం ఇవ్వకుండా ఈ నిర్ణయం ఎందుకు తీసుకు న్నారో స్పష్టం చేయాలని కోరారు. దీంతో హాకీ ఇండియాలో అంతర్గత విభేదాలు బహిర్గ తమైనట్లు చర్చ జరుగుతోంది. అయితే అంతర్జాతీయ హాకీలో




అంతటా వాడుతున్న సింథటిక్ పిచ్‌లు నీలి రంగులో ఉంటాయి. జెర్సీలు కూడా అదే రంగులో ఉంటే కలిసిపోతున్నాయని.. అందుకే ఆటగాళ్లు, కోచ్‌ల సూచనతో జాతీయ జెండాలో భాగమైన కాషా యాన్ని ఎంపిక చేశామని హాకీ ఇండియా పేర్కొన్న సంగతి తెలిసిందే. అయితే జెర్సీ రంగు మార్పుపై విమర్శలు

# టీమిండియాకు గుడ్‌న్యూస్- శ్రీలంకతో టెస్టు సిరీస్‌కు బుమ్రా సిద్ధం

**ఇంటర్నెట్ డెస్క్:**
శ్రీలంకతో జరిగే రెండు టెస్టుల సిరీస్‌కు ముందు భారత జట్టుకు ఓ గుడ్‌న్యూస్ అందింది. స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా పూర్తి స్థాయి ఫిట్‌నెస్ సాధించినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ పరీక్షల్లో బుమ్రా పాసైనట్లు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ వెల్లడించింది. దీంతో ఆగస్టు 15 నుంచి శ్రీలంకతో ప్రారంభం కానున్న రెండు టెస్టుల సిరీస్‌కు బుమ్రా అందుబాటులో ఉండనున్నాడు. ఈ సిరీస్ కోసం భారత సెలక్షన్ కమిటీ ఇటీవల జట్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. బుమ్రా, సాయి సుదర్శన్‌లకు ఫిట్‌నెస్ క్లియరెన్స్ వస్తేనే మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటారని అందులో పేర్కొంది. తాజా పరిణామంతో బుమ్రా ఆడటంపై క్లారిటీ వచ్చినట్లే.ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో బుమ్రా తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. దీంతో లార్డ్స్‌లో జరిగిన మూడో వన్డేకు దూరమయ్యాడు. అయితే ఇప్పుడు పూర్తిగా కోలుకుని శ్రీలంకతో ఆగస్టు 15 నుంచి గాలేలో ప్రారంభమయ్యే తొలి టెస్టుతో పాటు ఆగస్టు 23 నుంచి కొలంబోలో జరిగే రెండో టెస్టులోనూ ఆడే అవకాశాలు మెరుగయ్యాయి. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ రేసులో నిలవాలంటే భారత్ మిగిలిన తొమ్మిది టెస్టుల్లో కనీసం ఏడు మ్యాచ్‌లు గెలవాల్సి ఉంది. అందులో భాగంగా శ్రీలంకపై 2-0తో సిరీస్ గెలవడం భారత జట్టుకు అత్యంత కీలకం. ఆ తర్వాత న్యూజిలాండ్ పర్యటన ఉండటంతో ఈ సిరీస్‌కు మరింత ప్రాధాన్యం ఏర్పడింది. ఇప్పటికే గాయాల కారణంగా హర్షిత్ రాణా, నితీశ్ కుమార్ రెడ్డి జట్టుకు దూరమయ్యారు. అలాగే వాషింగ్టన్ సుందర్ కండరాల గాయంతో తొలి టెస్టుకు అందుబాటులో ఉండడం లేదు. ఆకాశ్ దీప్ కూడా వెన్ను ఒత్తిడి గాయం నుంచి ఇంకా కోలుకుంటున్నాడు. ఈ పరిస్థితుల్లో బుమ్రా ఫిట్‌నెస్ సాధించడం టీమిండియాకు భారీ ఊరటనిచ్చే అంశంగా మారింది.




# స్పోర్ట్స్

## 2027 వన్డే ప్రపంచ కప్ భువీని జట్టులోకి తీసుకోవాలి: అశ్విన్




**ఇంటర్నెట్ డెస్క్:**
వన్డే ప్రపంచ కప్ 2027 సమీపిస్తోన్న నేపథ్యంలో భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ప్రపంచ కప్‌లో భారత తుది జట్టు గురించి అంచనా వేశాడు. ఈ క్రమంలో స్టార్ బౌలర్ భువనేశ్వర్ కుమార్‌ను జట్టులోకి తీసుకోవాలని మేనేజ్‌మెంట్‌కు సూచించాడు. ఈ మెగా టోర్నీకి సౌతాఫ్రికా, నమీబియా, జింబాబ్వే దేశాలు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్న సంగతి తెలిసిందే. విదేశీ పిచ్‌లపై భువీ అనుభవం ఎంతో ఉపయోగ పడుతుందని అభిప్రాయ పడ్డాడు. వన్డే ప్రపంచ కప్ 2027లో భువనేశ్వర్ కుమార్‌ను కచ్చితంగా పరిగణనలోకి తీసుకోవాలి. ఫస్ట్‌క్లాస్, విజయ్ హజారే ట్రోఫీ సహా అన్ని టోర్నీల్లో అతడిని ఆడించి దక్షిణాఫ్రికా ప్రపంచ కప్‌కు సిద్ధం చేయాలి. అక్కడ అతడి అనుభవం జట్టుకు ఎంతో అవసరం అవుతుంది' అని అశ్విన్ పేర్కొన్నాడు. 2022 తర్వాత వన్డేలు ఆడని భువనేశ్వర్.. ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఆ సీజన్‌లో 28 వికెట్లు తీసి తన సత్తా చాటాడు. దీంతో ప్రపంచకప్‌కు జట్టును సిద్ధం చేసే క్రమంలో అతడిని మరోసారి పరిశీలించాలని అశ్విన్ అభిప్రాయపడ్డాడు. మరోవైపు శ్రీలంకతో ఆగస్టు 15 నుంచి గాలే వేదికగా ప్రారంభమయ్యే తొలి టెస్టులో భారత్ ముగ్గురు స్పెషలిస్ట్ స్పిన్నర్లతో బరిలోకి దిగాలని అశ్విన్ సూచించాడు. రవీంద్ర జడేజా, మానవ్ సుతార్, కుల్‌దీప్ యాదవ్.. ఈ ముగ్గురినీ తుది జట్టులోకి తీసుకోవాలని అన్నాడు.

# 'రామాయణం' ట్రైలర్‌పై శివసేన మాజీ ఎంపీ ప్రియాంక చతుర్వేది ఆగ్రహం




బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతున్న 'రామాయణం' చిత్ర ట్రైలర్‌పై శివసేన (యూబీటీ) నాయకురాలు, మాజీ రాజ్య సభ ఎంపీ ప్రియాంక చతుర్వేది విమర్శలు గుప్పించారు. చిత్రంలో నటీనటుల ఎంపిక (క్యాస్టింగ్), విజువల్ ఎఫెక్ట్స్ (వీఎఫ్ఎక్స్), నటన, వస్త్రధారణ, సంగీతం వంటి ఏ అంశం కూడా ఆకట్టుకునేలా లేదంటూ ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "'రామాయణం' టీజర్‌ను ఇప్పటివరకు ఎందుకు ఇంత రహస్యంగా ఉంచారో ఇప్పుడు అర్థమవుతోంది. చిత్రంపై నెలకొన్న భారీ అంచనాలకు ఇది ఏమాత్రం తగినట్లుగా లేదు. సరిగ్గా లేని నటీనటుల ఎంపిక, వీఎఫ్ఎక్స్, నటన, వింతగా ఉన్న వస్త్రధారణ, ఇంకా మెరుగ్గా ఉండాల్సిన సంగీతం ఇలాఏదీ మెప్పించేలా లేదు. దూరదర్శన్ 'రామాయణం' ఎప్పటికీ అజరామరంగా నిలిచి పోతుంది" అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. నితేష్ తివారీ దర్శకత్వంలో రెండు భాగాలుగా తెరకెక్కుతున్న ఈ చిత్ర టీజర్‌ను గురువారం బ్రహ్మ ముహూర్తంలో విడుదల చేశారు. ఇందులో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. నమిత్ మల్హోత్రాకు చెందిన ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని 2026 నవంబర్ 8న దీపావళి కానుకగా విడుదల చేయనున్నారు. అయితే, హనుమంతుడి పాత్ర పోషిస్తున్న సన్నీ డియోల్ ఈ టీజర్‌లో ఎక్కడా కనిపించకపోవడం గమనార్హం. ప్రస్తుతం ఈ టీజర్‌పై సామాజిక మాధ్యమాల్లో మిశ్రమ స్పందనలు వ్యక్తమవుతున్నాయి. చిత్ర నిర్మాణ విలువలు, రావణుడిగా యశ్ ఆహార్యం, విజువల్స్‌ను కొందరు నెటిజన్లు ప్రశంసిస్తుండగా, మరికొందరు మాత్రం సన్నివేశాల్లో భావోద్వేగాలు కొరవడ్డాయని, కొన్ని పాత్రల ఎంపికతో పాటు ఆధునిక శైలిలో ఉన్న స్టైలింగ్ ఏమాత్రం బాగోలేదని విమర్శిస్తున్నారు.

## ఇండస్ట్రీలోకి బాలయ్య కుమార్తె ఎంట్రీ..?

నటసింహం నందమూరి బాలకృష్ణ చిన్న కుమార్తె నందమూరి తేజస్విని సినీ రంగంలోకి అడుగుపెట్టబోతున్నారనే ప్రచారం ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందనున్న ఓ వైవిధ్యమైన చిత్రంతో ఆమె హీరోయిన్‌గా వెండితెరకు పరిచయం కానున్నారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. సందేశాత్మక అంశాలతో తెరకెక్కనున్న స్పోర్ట్స్ డ్రామా ద్వారా తేజస్విని తన నటనా ప్రయాణాన్ని ప్రారంభించే అవకాశముందని ప్రచారం జరుగుతోంది. ఆసక్తికరంగా, బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞ సినీ అరంగేట్రం కంటే ముందే తేజస్విని కెమెరా ముందుకు రానున్నారనే టాక్ కూడా వినిపిస్తోంది. ఇటీవల ప్రముఖ కొరియోగ్రాఫర్ భాను మాస్టర్‌తో కలిసి 'లవ్ స్టోరీ' చిత్రంలోని 'సారంగ దరియా' పాటకు తేజస్విని చేసిన డ్యాన్స్ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయింది. ఆమె డ్యాన్స్, స్క్రీన్ ప్రెజెన్స్‌కు నందమూరి అభిమానులు ప్రశంసలు కురిపించారు. ఈ నేపథ్యంలో తేజస్విని హీరోయిన్‌గా ఎంట్రీ ఇస్తారనే ప్రచారం నందమూరి అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. అయితే దీనిపై బాలకృష్ణ కుటుంబం, చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



## షూటింగ్‌లో రష్మికకు గాయం.. ఆరు వారాల విశ్రాంతి



ప్రముఖ నటి రష్మిక మందన్న ఒక చిత్రం షూటింగ్‌లో గాయపడ్డారు. ఒక పాట చిత్రీకరణలో భాగంగా డ్యాన్స్ చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఆమెను పరీక్షించిన వైద్యులు తుంటి భాగంలో బలమైన గాయమైనట్లు నిర్ధారించి, ఆరు వారాల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రష్మిక మందన్న 'రణబాలి' అనే చిత్రంలో తన భర్త, హీరో విజయ్ దేవరకొండ సరసన నటిస్తున్నారు. దీనితో పాటు, 'మైసా' అనే మహిళా ప్రాధాన్యత కలిగిన చిత్రంలోనూ ఆమె ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. వరుస సినిమాలతో బిజీగా ఉన్న తరుణంలో రష్మిక గాయపడటం ఆమె నటిస్తున్న చిత్రాల షూటింగ్‌లపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఆరు వారాల పాటు రష్మిక విశ్రాంతి తీసుకోవాల్సి రావడంతో, ఆమె అంగీకరించిన సినిమాల చిత్రీకరణ షెడ్యూల్స్ వాయిదా పడనున్నాయి. ఈ గాయం నుండి ఆమె త్వరగా కోలుకోవాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# ఒకవైపు నీతులు, మరోవైపు పార్టీలా? కంగన పాత వీడియోతో సోషల్ మీడియాలో రచ్చ

బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రనౌత్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. యువతరంపై ఆమె చేసిన 'గట్టర్ జనరేషన్' వ్యాఖ్యలు దుమారం రేపుతున్న వేళ, ఆమెకు సంబంధించిన ఒక పాత వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ వీడియోపై నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.దఇటీవల నీట్-యూజీ 2026 నిరసనలపై స్పందిస్తూ, ఆందోళనల్లో పాల్గొంటున్న మహిళలను ఉద్దేశించి కంగనా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాశ్చాత్య సంస్కృతిని అనుసరించే కొందరు భారతీయ మహిళలు దేశ సంప్రదాయాలకు వ్యతిరేకంగా నడుచుకుంటున్నారని, వారిని 'జనరేషన్ గట్టర్' అని పిలుస్తానని అన్నారు. వారికి చదువు సరిగా రాదని, మంచి గృహిణులుగా కూడా ఉండలేరని ఘాటుగా విమర్శించారు. అంతకుముందు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ప్రతినిధి సౌరవ్ దాస్‌ను 'పనికిరాని నిరుద్యోగి' అని తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పేర్కొన్నారు.

**-వైరల్ అవుతున్న పాత వీడియో**



ఈ వివాదం నడుస్తుండగానే, కంగనాకు సంబంధించిన ఒక పాత వీడియోను నెటిజన్లు వెలుగులోకి తెచ్చారు. 2018లో కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ సందర్భంగా జరిగిన ఒక ఆఫ్టర్-పార్టీలో కంగనా ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ, సరదాగా గడుపుతున్న దృశ్యాలు ఆ వీడియోలో ఉన్నాయి. నలుపు రంగు దుస్తుల్లో ఆమె స్వేచ్ఛగా పార్టీని ఆస్వాదిస్తున్నట్లు కనిపించింది.

**-సోషల్ మీడియాలో మిశ్రమ స్పందన**

ఈ వీడియో వైరల్ అవ్వడంతో సోషల్ మీడియాలో పెద్ద చర్చే మొదలైంది. యువతకు, మహిళలకు నీతులు చెబుతున్న కంగనా, గతంలో ఇలా పార్టీలలో స్వేచ్ఛగా గడపడం ఏమిటని కొందరు ఆమె ద్వంద్వ వైఖరిని ప్రశ్నిస్తూ ట్రోల్ చేస్తున్నారు. అయితే, మరికొందరు ఆమెకు మద్దతుగా నిలుస్తున్నారు. "ఆమె తన వ్యక్తిగత జీవితంలో సరదాగా గడపటంలో తప్పేముంది? ఎవరినీ ఇబ్బంది పెట్టనంత వరకు సమస్య లేదు కదా?" అంటూ కామెంట్లు పెడుతున్నారు. తన నటనతో ఎంతో పేరు తెచ్చుకున్న కంగనా, ఇలాంటి వ్యాఖ్యలతో తన స్థాయిని తగ్గించుకోవద్దని మరికొందరు హితవు పలుకుతున్నారు. మొత్తం మీద, సౌరవ్ దాస్‌తో మొదలైన మాటల యుద్ధం, 'గట్టర్ జనరేషన్' వ్యాఖ్యలతో మరింత ముదిరి, ఇప్పుడు పాత వీడియో వైరల్ అవ్వడంతో ఈ వివాదం మరింత పెద్దదవుతోంది. ఈ అంశంపై నటులు సోనూసూద్, రాఖీ సావంత్ వంటి వారు కూడా కంగనా వ్యాఖ్యలను విమర్శించారు.

Edited, Printed,Published and Owned by Vadla Madhusudhan chary, H. NO. 42-397 Anjaiah- Nagar, Behind Hanuman temple, ALLWYN COLONY Medchal Malkajgiri, Telangana 500037,
Printed at NALIVELLI EXPRESS, PUBLISHED FROM HNo1-1A9T-10,Main road, pattikonda kurnool, Andhrapradesh 518380, Cell.No.9966555449